ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

తూర్పుగోదావరి

జిల్లా వార్తలు

గురువారం 13 జూన్ 2024 | 5



గోదావరిలో కృష్ణా జిల్లా ఈహెచ్‌ఓపీఆర్‌డీ మృతదేహం 6

ప్రైవేట్ ఉద్యోగి అనుమానాస్పద మృతి

మూడు జిల్లాలకు.. మూడు



డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్





కందుల దుర్గేష్




వాసంశెట్టి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ముగ్గురిని మంత్రి పదవులు వరించాయి. ముందుగా ఊహించినట్టుగానే జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు డిప్యూటీ సీఎం పదవి లభించింది.. ఇక నిడదవోలు నియోజకవర్గం నుంచి జనసేన నాయకుడు కందుల దుర్గేష్‌కు చోటు దక్కింది.. రామచంద్రపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన వాసంశెట్టి సుభాష్‌ను అనూహ్యంగా మంత్రి పదవి వరించింది.. ఈ ముగ్గురూ తొలిసారే ఎమ్మెల్యేలుగా ఎన్నికవడం గమనార్హం. కాకినాడ, తూర్పు గోదావరి, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల నుంచి ముగ్గురు మంత్రులుగా ఎన్నికవడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కూటమి నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే పార్టీలోని సీనియర్లు మాత్రం గుర్రుగా ఉన్నారు.

- డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్
- కేబినెట్‌లో దుర్గేష్, సుభాష్‌లకు చోటు
- ముగ్గురూ తొలిసారిగా ఎమ్మెల్యేలు
- సామాజికవర్గాల వారీగా కేటాయింపు
- మూడు జిల్లాలకు ముగ్గురు మంత్రులు
- శాఖల కేటాయింపుపై ఎదురుచూపులు
- సీనియర్లకు దక్కని మంత్రి పదవులు

పవర్ స్టార్



(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

ముఖ్యమంత్రి చంద్రబాబు కేబినేట్‌లో జిల్లాకు మరోసారి పెద్దపీట లభించింది.మంత్రివర్గ కూర్పులో ఐదేళ్ల తర్వాత మళ్లీ జిల్లాకు డిప్యూటీ సీఎం పదవి లభించింది. పిఠాపురం ఎమ్మెల్యేగా విజయం సాధించిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను డిప్యూటీ సీఎంగా పదవి వరించింది. ఈ మేరకు బుధవారం పవన్ డిప్యూటీ సీఎం హోదాలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన పవన్ మంత్రిగాను బాధ్యతలు స్వీకరించడంతో అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ఆనందం మిన్నంటుతోంది.జనసేన అధినేత పవన్‌కల్యాణ్ రాజకీయంగా ఈ ఎన్నికల్లో కాకినాడ జిల్లాపై పూర్తిస్థాయిలో దృష్టిసారించారు.తన వారాహి రాజకీయ యాత్రను జిల్లా నుంచే ప్రారంభించారు.2019 ఎన్నికల్లో భీమవరం,గాజువాక స్థానాల నుంచి పోటీచేసి ఓటమి పాలవడంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా ఎమ్మెల్యేగా గెలిచి శాసనసభలో అడుగుపెట్టాలని పవన్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. సామాజికపరంగా,అభిమానులపరంగా అనువుగా ఉన్న పిఠాపురాన్ని ఎంచుకుని పోటీచేశారు.పవన్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.72వేలకుపైగా మెజార్టీ ఇచ్చారు.దీంతో పవన్ తొలిసారిగా ఎమ్మెల్యే అ య్యారు. కూటమి విజయంలో కీలకపాత్ర పోషించడంతో జనసేనకు మంత్రి పదవులు లభించాయి. ఇప్పుడు అందరి దృష్టి పవన్‌పైనే నెలకొంది. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే 14 అంశా ల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని పవన్ తన అజెండాలో ప్రకటించారు.ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం హోదాలో పవన్ తన పనితీరు ఎలా చూపిస్తారనేది ఆసక్తిగా మారింది.ప్రస్తుతం పవన్ చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి.వీటిని పూర్తి చేసి కొత్తవి అంగీకరించకుండా జిల్లాపై పూర్తి స్థాయిలో దృష్టిపెడతారని చెబుతున్నారు.

ఆ రెండూ రెండో సారే..

పవన్ డిప్యూటీ సీఎం హోదాలో మంత్రి అయిన నేపథ్యంలో పిఠాపురం నియోజకవర్గానికి ఎన్నో ఏళ్ల తర్వాత మళ్లీ కీలకమైన గుర్తింపు వచ్చినట్లయింది. 1992లో కాంగ్రెస్ తరపున ఈ నియోజకవర్గం నుంచి కొప్పన మోహనరావు ఎమ్మెల్యేగా రెండోసారి నెగ్గి కోట్ల విజయభాస్కరరెడ్డి మంత్రి వర్గంలో అటవీశాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత మళ్లీ ఇన్నేళ్ల తర్వాత నియోజకవర్గానికి మంత్రి పదవి లభించింది. డిప్యూటీ సీఎం పదవి హోదా తొలిసారి నియోజకవర్గానికి లభించింది. మరో పక్క డిప్యూటీ సీఎం పదవి రెండోసారి జిల్లాకు లభించినట్లయింది. 2014లో ఏర్పడ్డ టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు మంత్రివర్గంలో పెద్దాపురం ఎమ్మెల్యేగా విజయం సాధించిన నిమ్మకాయల చినరాజప్పకు డిప్యూటీ సీఎం హోదాలో హోంమంత్రి అయ్యారు. ఐదేళ్ల తర్వాత ఇప్పుడు అదే టీడీపీ ప్రభుత్వంలో పవన్ రూపంలో జిల్లాకు డిప్యూటీ సీఎం పదవి వచ్చింది. మాజీ మంత్రులు యనమల,రాజప్ప, సీనియర్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తదితరులు మంత్రి పదవికి అవకాశం ఉంటుందేమోనని భావించారు. కూటమి ప్రభుత్వంలో భాగంగా పదవులు ఇవ్వాల్సి రావడంతో టీడీపీకి వచ్చే మంత్రి పదవుల్లో కొంత కోత పడింది. జిల్లాలో టీడీపీ సీనియర్ ఎమ్మె ల్యేలకు మంత్రి పదవి దూరమైంది.పార్టీలో కొత్త రక్తాన్ని ఎక్కించాలనే విధా నంలో భాగంగా ఈ దఫా సీనియర్లకు ఛాన్సులు దక్కలేదు.

నిడదవోలుకు.. తొలి మంత్రి

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

కందుల దుర్గేష్‌ను అదృష్టం వరించింది.చంద్రబాబు మంత్రి వర్గంలో జిల్లా నుంచి నిడదవోలు జనసేన ఎమ్మెల్యే కందుల దుర్గేష్ అవకాశం దక్కింది.జిల్లా నుంచి సీనియర్ నేతలు,కొత్తవారూ మంత్రి పదవులు ఆశించారు. కానీ కందుల దుర్గేష్ ఒక్కరికే జిల్లా నుంచి అవకాశం దక్కింది. తాత రాజమ హేంద్రవరం మాజీ ఎమ్మెల్యే, మూడు సార్లు మునిసిపల్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన పోతుల వీరభద్రరావు వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చారు. విద్యార్థి నాయకుడిగా జీవితం ఆరంభించిన దుర్గేష్ అంచలం చెలుగా ఎదిగారు. కాపు సామాజిక వర్గానికి చెందిన దుర్గేష్ అన్ని సామాజికవర్గాల్లో మంచి వాడిగా పేరుతెచ్చుకోవడం గమనార్హం. ఎన్నికల సంగ్రామంలో ఉండగా ఆయన సతీమణి అనారోగ్యంతో మృతి చెందారు.ఎన్నికల ప్రచారంలో ఉండగా ఆయన తల్లి కాలం చేశారు. ఆ కష్టాలను దిగమింగుకుని ప్రజలతో మమేకమై వారి మనసులు చూరగొన్నారు. జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా ఉన్న ఆయన రాజమ హేంద్రవరం రూరల్ నుంచి జనసేన టికెట్ ఆశిం చారు. అయితే టీడీపీ సీనియర్ నాయకుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉండడంతో దుర్గేష్‌కు అవకాశం దక్క లేదు. దీంతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ టీడీపీ అధినేత చంద్రబాబుతో సంప్రదించి నిడదవోలు నుంచి పోటీ చేయించారు. దుర్గేష్‌కు కొత్త నియోజకవర్గమైనా ఒంటరిగా వెళ్లి ఓటర్ల మనసు చూరగొని విజయం సాధించగలిగారు.అనూహ్యంగా ఎమ్మెల్యేగా విజయం సాధించడమే కాకుండా ఏకంగా ఇవాళ చంద్రబాబు కేబినెట్‌లో మంత్రి పదవి సాధించారు.జిల్లాలో ఏకైక మంత్రిగా తెర మీదకు వచ్చారు.ఆయనకు మంత్రి పదవి దక్కడంతో జిల్లా వ్యాప్తంగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గత ఎన్నికల్లో రూరల్ నుంచి పోటీ చేశారు.ఈసారి పొత్తుల వల్ల ఆయనను నిడదవోలు నుంచి పోటీ పెట్టగా, ఎమ్మెల్యేగా ఎన్నికడంతో పాటు మంత్రి కూడా అయ్యారు.

నిడదవోలుకు తొలి మంత్రి


నిడదవోలు నియోజకవర్గం 2009 ముందు జరిగిన పునర్విభజనలో ఏర్పడింది. అప్పటి వరకూ ప్రస్తుతం ఉన్న నిడదవోలు మండలం కొవ్వూరులో, ఉండ్రాజవరం మండలం తణుకు నియోజకవర్గం, పెరవలి మండలం పెను గొండ నియోజకవర్గంలో ఉండేవి. ఈ మూడు మండలాలు కలిపి ఏర్పడిన నిడదవోలు నియోజకవర్గానికి తొలిసారిగా మంత్రి పదవి దక్కడం గమనార్హం.

నూతన అధ్యాయానికి నాంది
కందుల దుర్గేష్, మంత్రి



కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం లభించడం నా అదృష్టం. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి వర్గంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన బుధవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది.ఆ దుర్మార్గ పాలనకు ప్రజలు అంతం పలికారు. నూతన అధ్యాయానికి నాంది పలికారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అనుభవం కలిగిన చంద్రబాబు యుక్తి, శక్తిమంతుడైన పవన్‌శక్తి, ప్రధాని మోదీ స్ఫూర్తితో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకుని వెళ్లవలసి ఉందన్నారు. అభివద్ధి, సంక్షేమం సమపాలనతో ముం దుకెళతామన్నారు. నిడదవోలు నియోజకవర్గాన్ని గత పాలకులు నిర్లక్ష్యం చేశారు. కొత్త జిల్లానూ, ఉమ్మడి జిల్లాలను కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేశా రు. మనకు పోలవరం పూర్తి కావడం అత్యవసరం. రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాలు కూడా అవసరమని స్పష్టం చేశారు.

సుభాష్‌కు కలిసొచ్చిన అదృష్టం..



(అమలాపురం-ఆంధ్రజ్యోతి)

ఒక కార్యకర్త మంత్రి అయ్యారు.. అదృష్టం కలిసి వస్తే ఎవరూ అడ్డుకోలేరనే దానికి సుభాష్ సంఘటనే ఒక ఉదాహరణ. అమలాపురానికి చెందిన వాసంశెట్టి సుభాష్ మూడు నెలల కిందట మండపేటలో తెలుగుదేశం పార్టీలో చేరారు. రామచంద్రపురం స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి ఘన విజయం సాధించారు. ఎమ్మెల్యే ఎన్నికైన కొన్ని రోజుల్లోనే చంద్రబాబు మంత్రివర్గంలో స్థానం లభించింది. సామాజికవర్గ సమీకరణల నేపథ్యంలో సుభాష్‌ను పదవి వరించింది. సుభాష్ వైసీపీలో ఒక సాధారణ కార్యకర్త వైసీపీ విధానాలు నచ్చకపోవడం.. నాటి మంత్రి పినిపే విశ్వరూప్‌తో పొసగకపోవడంతో పార్టీ దూరమయ్యారు. అనంతరం సుభాష్ తన రాజకీయ జీవితాన్ని కీలకంగా మలుపు తిప్పుకోగలిగారు. మండపేట ప్రచారానికి వచ్చిన చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన సుభాష్ వెంటనే రామచంద్రపురం నుంచి బరిలో దిగారు. నియోజకవర్గం కొత్తదైనా రాజకీయ దిగ్గజాలు ఉన్న నియోజకవర్గంలో వ్యూహాత్మకంగా ముందుకు సాగుతూ టీడీపీ అభ్యర్థిగా ఘన విజయం సాధించారు. అనూహ్యంగా చంద్రబాబు మంత్రివర్గంలో కోనసీమ జిల్లా నుంచి స్థానం లభించిన ఏకైక వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. కోనసీమ జిల్లాలో ఇద్దరు కీలక ఎమ్మెల్యేలకు మంత్రి వర్గంలో స్థానం లభిస్తుందని కొన్ని రోజులుగా ప్రచారం జరిగింది. కానీ సామాజికవర్గాల సమతూకంలో భాగంగా వారికి మంత్రి పదవులు రాలేదని తెలుస్తోంది. కూటమి గెలుపులో జనసేన కీలక పాత్ర పోషించింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో జనసేన కోటాలో రెండు మంత్రి పదవులు పవన్‌కల్యాణ్, కందుల దుర్గేష్‌లకు వెళ్లాయి. దీంతో వారి సామాజికవర్గం నుంచి టీడీపీలో ఉన్న ఇతరులకు అవకాశం ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో కోనసీమ జిల్లాలోని బలమైన సామాజిక వర్గంనుంచి పోటీ చేసి గెలిచిన సుభాష్‌కు అదృష్టం కలిసి వచ్చింది. రామచంద్రపురం నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన చెల్లుబోయిన వేణు వైసీపీ హయాంలోను, గతంలో ఇక్కడి నుంచి పోటీ చేసి గెలిచిన పిల్లి సుభాష్ చంద్రబోస్ సైతం కాంగ్రెస్ హయాంలోను, ఎమ్మెల్సీగా ఉంటూ వైసీపీ హయాంలోను మంత్రి పదవి పొందారు. వీరంతా ఒకటే సామాజికవర్గం కావడం గమనార్హం. ఇలా వరుసగా రామచంద్రపురం నుంచి ఎన్నికైన పిల్లి సుభాష్‌చంద్రబోస్, చెల్లుబోయిన వేణు, ఇప్పుడు కూటమినుంచి గెలిచిన వాసంశెట్టి సుభాష్‌కు మంత్రి పదవి దక్కిందని పలువురు భావిస్తున్నారు.

నేటి నుంచి బడులు ప్రారంభం
పంపిణీకి విద్యా కిట్లు సిద్ధం - పేరు మారిన మధ్యాహ్న భోజనం

కోరుకొండ, జూన్ 12 : వేసవి సెలవులు అనంతరం అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు గురువారం నుంచి పునఃప్రారంభంకానున్నాయి. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. వాస్తవానికి ఈ నెల 12వ తేదీ బుధవారం పాఠశాలలు పునఃప్రారంభం కావాల్సి ఉండగా చంద్రబాబు ముఖ్యమంత్రిగా, మంత్రుల ప్రమాణస్వీకార మహోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ పాఠశాలల పునఃప్రారంభం ఒక రోజు వాయిదా వేసింది. ఇప్పటికే జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలన్నింటికి సరఫరా చేయాల్సిన పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, స్టూడెంట్ కిట్స్ ఆయా పాఠశాలలకు విద్యాశాఖ చేరవేసింది. గురువారం పాఠశాలలు ప్రారంభం కాగానే విద్యార్థులందరికీ స్టూడెంట్ కిట్స్ అందజేసే విధంగా ఆదేశాలు జారీ చేశారు. గతంలో జగనన్న విద్యాకానుక పేరున విద్యార్థులకు అందించే విద్యాకానుకను ఈ సంవత్సరం స్టూడెంట్స్ కిట్‌లుగా పేరుమార్చారు. విద్యార్థులకు అందించాల్సిన మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రస్తుత విద్యాసంవత్సరంలో పేరుమార్చారు.గతంలో జగనన్న గోరుముద్ద పేరుతో అమలు చేసే మధ్యాహ్న భోజనం పథకం ప్రస్తుతం పీఎం పోషణ గోరుముద్ద పేరుతో అమలు చేయనున్నారు.

ప్రమాణం..ఆనందం

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 12 : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు చేసిన ప్రమాణస్వీకారాన్ని జిల్లా వ్యాప్తంగా 29 డిజిటల్ ఎల్‌ఈడి స్క్రీన్లపై ప్రజలు తిలకించారని జిల్లా కలెక్టర్ డాక్టర్ కే.మాధవీలత తెలిపారు. జిల్లాలో రాజమహేంద్రవరం ,రూరల్, అనపర్తి, రాజానగరం, కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల్లోని 19 మండలాల్లో డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేశామని చెప్పారు. అనపర్తిలో కళావేదిక, బిక్కవోలులో కాపుల కల్యాణ మండపం, రంగంపేటలో మార్కెట్ దగ్గర, వడిసలేరులో కాకతీయ కమ్మ కళ్యాణ మండపం, గోకవరం ఆదర్శ ఫార్మసీ కాలేజీ, కొత్తపల్లిలో, కొవ్వూరు యువ రాజ్ ఫంక్షన్ హాలు, మండల ఎంపిడిఓ కార్యాలయంలో, దేవరపల్లిలో ఆర్యవైశ్య కళ్యాణమండపంలోను, బస్టాండ్ వద్ద, గోపాలపురంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలోను, నల్లజర్ల ఎంపీడీవో కార్యాలయంలోను, తాళ్ళపూడి పంచాయతీ కార్యాలయం, చాగల్లు సుబ్రహ్మణేశ్వర ఆడిటోరియం, నిడదవోలు ఆంజనేయస్వామి ఆలయం వద్ద, గీతామందిరం, సమిశ్రగూడెం, నిడదవోలు అర్బన్ రోటరీ ఫంక్షన్ హాలు, ఉండ్రాజవరం శివాలయం సెంటర్ ,పెరవలి ఎంపిడిఓ కార్యాలయం , కడియం దేవి సెంటర్, రాజమహేంద్రవరం రూరల్‌లో బొమ్మూరు నరసింహరాజు కల్యాణ మండపం, కోరుకొండ మండల ప్రజాపరిషత్, రాజానగరం మండల ప్రజాపరిషత్ , సీతానగరం జీవీకే కన్వెన్షన్ హాలు, రాజమహేంద్రవరం ఆనం కళాకేంద్రం, సుబ్రహ్మణ్య మైదానం, పుష్కరాలరేవు. ఏవీఏ రోడ్డు రామాలయం, లూథరన్ స్కూల్, కంబాలచెరువు హైటెక్ బస్టాండ్, ఆల్‌కట్ గార్డెన్స్ మునిసిపల్ కల్యాణ మండపం, మునిసిపల్ స్టేడియం, క్వారీసెంటర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్క్రీన్లలో ప్రమాణ స్వీకారోత్సవాలను ప్రజలు తిలకించారని కలెక్టర్ తెలిపారు.



రాజమండ్రిలో మహిళల పాలాభిషేకం



కనుల పండువ : రాజమహేంద్రవరంలో కంబాల చెరువు హైటెక్ బస్టాండ్ వద్ద తిలకిస్తున్న జనం



కొవ్వూరు యువరాజు ఫంక్షన్ హాలులో నాయకులు



ఉండ్రాజవరం మండలం వేలివెన్ను ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద నినాదాలు



అనపర్తిలో తల్లికి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తనయుడు మనోజ్‌రెడ్డి



సభా వేదిక వద్ద కోలాహలం





వేదిక ముందు నందమూరి, నారా కుటుంబ సభ్యులతో హీరో రామ్‌చరణ్

చంద్రబాబు అనే నేను..

ప్రభంజనమై మేమూ..

కేసరపల్లిలో ఘనంగా టీడీపీ కూటమి మహా పట్టాభిషేకం

ప్రజాతీర్పునకు పట్టాభిషేకమైంది. జనం ప్రభంజనమై పండుగలా కదిలింది. అభిమాన కోలాహలం నడుమ కేసరపల్లి జయకేతనమై ఎగరగా, గన్నవరం జనవరమై జేజేలు పలికింది. 'నారా చంద్రబాబు నాయుడు అను నేను..' అనే మాటతో అభిమాన సంబరాలు అంబరాన్నంటాయి. కేసరపల్లిలో బుధవారం ఉదయం జరిగిన టీడీపీ కూటమి ప్రమాణస్వీకార మహోత్సవానికి అతిరథ మహారథులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సినీ ప్రముఖులు రజనీకాంత్, చిరంజీవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. - విజయవాడ, ఆంధ్రజ్యోతి

బస్సెక్కిన అభిమానం





చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తుండగా నందమూరి రామకృష్ణ భావోద్వేగం, బాలకృష్ణ, భువనేశ్వరి అనురాగం, సభావేదిక వద్ద నాగలితో ఓ రైతు ప్రదర్శన



వేదికపై బాలకృష్ణ, రజనీకాంత్ దంపతులు, చిరంజీవి



జనసేన, టీడీపీ, బీజేపీ స్టిక్కరింగ్ స్కూటర్లపై వినూత్నంగా..

కల్యాణోత్సవాలకు ముస్తాబవుతున్న అప్పనపల్లి

● 17న స్వామివారి తిరుకల్యాణం

మామిడికుదురు, జూన్ 12: వైనతేయ గోదావరి తీరంలో ఉన్న బాలతిరుపతిగా వర్ధిల్లుతున్న అప్పనపల్లి శ్రీబాలబాలాజీ స్వామివారి కల్యాణోత్సవాలకు అప్పనపల్లి ముస్తాబవుతోంది. కల్యాణోత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని వివిధ రకాల రంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. కల్యాణోత్సవాలు ఈ నెల 16వ తేదీ ఆదివారం నుంచి 20న గురువారం వరకు ఐదు రోజుల పాటు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి గ్రంధి మాధవి తెలిపారు. స్వామివారి తిరు కల్యాణాన్ని జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి శుభ ముహూర్తంలో ఈనెల 17వ తేదీ సోమవారం రాత్రి 8.59 గంటలకు నిర్వహించనున్నట్టు తెలిపారు. జ్యేష్ఠశుద్ధ దశమి 16న ఆదివారం ఉదయం సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలకు శ్రీకారం చుడతామని, ఆదేరోజు సాయంత్రం విశ్వక్సేన ఆరాధనతో కల్యాణోత్సవాలకు అంకురార్పణ జరుగుతుందని తెలిపారు. ఈ కల్యాణోత్సవాల్లో భాగంగా ప్రతీరోజు ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, సహస్ర నామార్చనలు ఏర్పాటు చేశామని, 18న మంగళవారం సాయంత్రం 4 గంటలకు వేద పండితుల సదస్సులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. స్వామివారికి చక్రస్నానం 19న బుధవారం ఉదయం 10 గంటలకు, 20న గురువారం ద్వాదశ ప్రదక్షిణలు, శ్రీపుష్పయాగం, రుత్విక్ సన్మానంతో స్వామివారి ఉత్సవాలు పరిపూర్ణమవుతాయని తెలిపారు. కల్యాణోత్సవం జరిగే ఐదురోజులు వివిధ రకాల సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కల్యాణోత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఏసీ కోరారు.

పద్మ అవార్డ్సు కోసం దరఖాస్తుల ఆహ్వానం

సర్పవరం జంక్షన్, జూన్ 12 : వివిధ రంగాల్లో అత్యున్నత ప్రతిభ కనబరచిన వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వం అందించే పద్మ అవార్డ్సు-2025 కోసం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సెట్రాజ్ సీఈవో ఏవీఎస్ఎన్ మూర్తి ఓ ప్రకటనలో కోరారు. సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యరంగం, సామాజిక సేవ లు, సైన్స్ ఇంజనీరింగ్, ప్రజావ్యవహారాలు, పౌరసేవలు, వృత్తి, పరిశ్రమ వంటి రంగాల్లో అత్యున్నతమైన ప్రతిభ కనబరచిన వారికి పద్మ అవార్డు అందించాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. ఆన్‌లైన్ ద్వారా రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ htpps://awards.gov.in వెబ్‌సైట్‌లో పేరు నమోదు చేసుకుని దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తిచేసిన దరఖాస్తుతో పాటూ సంబంధిత ధ్రువీకరణ రెండు సెట్ల పత్రాలను కాకినాడరూరల్ రమణయ్యపేట జిల్లా యువజన సర్వీసుల శాఖ (సెట్రాజ్)లో ఈనెల 20వ తేదీలోపు అందజేయాలని కోరారు. వివరాల కోసం 9849913065, 8919135344 సంప్రదించాలని సూచించారు.

కూటమి ప్రభుత్వంతో మహిళలకు రక్షణ

● కుమార్తె వైద్యం కోసం సీఎం చంద్రబాబును కలుస్తా: ఆరుద్ర

సర్పవరం జంక్షన్, జూన్ 12: సీఎం జగన్ పాలనలో మహిళలకు రక్షణ, భద్రత లేకుండాపోయింది. రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మహిళలకు అన్ని విధాలుగా భరోసా కలుగుతుంది. నా కుమార్తె సాయిలక్ష్మి చంద్ర వెన్నెముక అనారోగ్యంతో బాధపడుతోంది. సర్జరీ కోసం కోట్లు రూపాయలు అవసరం అవుతాయి. సొంత ఆస్తి విక్రయించి ఆపరేషన్ చేయిద్దామంటే వైసీపీ నాయకులు అడుగడుగునా అవరోధాలు కల్పించి ఆస్తి విక్రయించుకోలేని స్థితిలో కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. న్యాయం కోసం పోరాడితే ప్రభుత్వ పెద్దలు నా కుమార్తెను నన్ను పిచ్చాసుపత్రికి తరలించి మానసికంగా వేధింపులకు గురి చేశారు. అధికారులు, పోలీసుల వేధింపులు తట్టుకోలేక కాకినాడరూరల్ రాయుడుపాలెంలో సొంతిల్లు విడిచిపెట్టి వేరే రాష్ట్రంలో వారణాసిలో ఇప్పటివరకు తలదాచుకున్నా. వైసీపీ ప్రభుత్వ హయాంలో తన కుటుంబంపై వేధింపులు తప్పించి, తనకు నయాపైసా ఆర్థిక సహకారం అందలేదని, కేటీసీ విద్యాసంస్థల ఛైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి ఆర్థిక సహకారం అందించారన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో వైసీపీ పార్టీ ఓడిపోయి, ప్రజాశీస్సులతో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ఆహ్వానం రావడంతో బుధవారం చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి కుమార్తెతో సహా వచ్చినట్లు రాజులపూడి ఆరుద్ర తెలిపింది. సీఎంతోపాటూ మంత్రి లోకేష్‌ని వ్యక్తిగతంగా కలుసుకుని సీఎంగా బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపానన్నారు. తన కుమార్తె ఆరోగ్యం కోసం వైద్య సహాయం, ఆస్తుల విక్రయంపై అడ్డంకులు సృష్టిస్తున్న మాజీ మంత్రి వద్ద పనిచేసిన కానిస్టేబుల్స్‌పై చర్యలు తీసుకోవాలని కోరతా నన్నారు. నా కుమార్తెకు చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్‌లు న్యాయం చేస్తారనే నమ్మకం ఉందన్నారు.



సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకార ప్రాంగణంలో ఆరుద్ర

రేషన్ బియ్యం స్వాధీనం

ఏలేశ్వరం, జూన్ 12: కాకినాడజిల్లా ఏలేశ్వరంలో అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయిస్ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. గొల్లలమెట్ట వీధిలో ఒక ఇంట్లో అక్రమంగా కొనుగోలుచేసి నిల్వ ఉంచిన బియ్యాన్ని ముందస్తు సమాచారంతో రాజమహేంద్రవరం విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. ఆ ఇంట్లో 53 బస్తాల్లో ఉన్న సుమారు 2650 కిలోల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి నిల్వ ఉంచిన ఊటా మణీంద్రపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడిలో అధికారులు గంధం రవి, రెవెన్యూ అధికారులు కె. సత్యారావు, చిన్నారి పాల్గొన్నారు.



పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్న అధికారులు



వేంకటేశ్వరస్వామి దేవస్థానం సమీపంలో రోడ్డుపై దగ్ధమవుతున్న మోటారు సైకిల్

ద్విచక్ర వాహనం దగ్ధం

అమలాపురం టౌన్, జూన్ 12: స్థానిక మహిపాలవీధిలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం ఎదురుగా జాతీయ రహదారిపై వెళుతున్న ద్విచక్ర వాహనం బుధవారం మధ్యాహ్నం అగ్నికి ఆహుతైంది. యువకులు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా పొగలు రావడంతో అప్రమత్తమై మోటారు సైకిల్‌ను నిలుపుదల చేసి స్టాండ్ వేశారు. అప్పటికే మంటలు ఒక్కసారిగా చెలరేగి ఆ వాహనం పూర్తిగా కాలిపోయింది. అయితే ఆ వాహనం ఎవరిదో తెలియలేదు. మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవాల్లో భాగంగా సైలెన్సర్లు తీసి మోటారు సైకిళ్లు నడుపుతున్న రెండింటిని పట్టణ పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అదేవిధంగా నంబరు ప్లేటు లేని కారుని కూడా సీజ్ చేసినట్టు పట్టణ పోలీసులు తెలిపారు.

‘ఉత్తమ సాహిత్యంతో సంస్కారవంతమైన సమాజం’



డాక్టర్ యనమదల మురళీకృష్ణను సత్కరిస్తున్న నిర్వాహకులు

కార్పొరేషన్(కాకినాడ), జూన్ 12: మానవ విలువలను ప్రబోధించే మంచి సాహిత్యంతో సమాజాన్ని సంస్కరించవచ్చని ప్రముఖ సాహితీవేత్త కట్టమంచి బాలకృష్ణారెడ్డి అన్నారు. చిత్తూరు నగరంలోని రాజమహల్‌లో బుధవారం జరిగిన కుప్పం రెడ్డమ్మ సాహిత్య అవార్డుల ప్రదానం కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. చిత్తూరుకు చెందిన ప్రముఖ వైద్యురాలు కె.రామలక్ష్మి తన తల్లి స్మృతికి నివాళిగా తెలుగు రాష్ట్రాల్లో వివిధ సాహిత్య ప్రక్రియల్లో ప్రతిభ చూపిన రచయితలు, కవులకు 31ఏళ్లుగా సాహితీ అవార్డులు ఇస్తున్నారు. 2024 సంవత్సరానికి కాకినాడకు చెందిన డాక్టర్ యనమదల మురళీకృష్ణ సహా మరికొందరికి అవార్డులు అందించారు. ఈ సందర్భంగా ఆయన్ను సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ కె.రోజాప్రియ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సి.నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

గోదావరిలో తేలిన ఈవోపీఆర్డీ మృతదేహం

రాజమహేంద్రవరం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): కృష్ణా జిల్లాలో అదృశ్య మైన ఓ ప్రభుత్వాధికారి రాజమహేంద్రవరంలోని గోదావరిలో శవమై తేలారు. సీఐ ఫుల్లారావు, మృతుడి సోదరుడు వరప్రసాద్ తెలిపిన వివ రాల ప్రకారం.. పిండాల రేవులో ఓ శవం గోదావరిలో కొట్టుకువచ్చిందని వీఆర్వో ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. దీనిపై వేగంగా దర్యాప్తు చేయడంతో ఉయ్యూరు పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైందని తెలిసింది. తోట్లవల్లూరుకు చెందిన సుంకర వెంకటరమణారావు(61) ఈవోపీఆర్డీగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన తల్లి బందరులో ఉం టున్నారు. అప్పుడప్పుడు అక్కడికి వెళ్తారు. ఆ క్రమంలో తల్లి దగ్గరకు వెళ్తున్నానని సోమవారం పిల్లలకు మెస్సేజ్ పెట్టారు. మరుసటి రోజు రాకపోవడం, ఫోన్ పనిచేయకపోవడంతో భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. రమణారావుకు ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. పెద్ద అమ్మాయి భర్త కొవిడ్ సెకండ్ వేవ్‌లో చనిపోయారు. ఆ బాధ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారని వరప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. మృతికి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

యువతి అనుమానాస్పద మృతి

రాజమహేంద్రవరం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): యువతి అనుమానాస్పద మృతిపై ప్రకాశంనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలవరం మండలం తోటగొందికి చెందిన మిడియం రాజ్యలక్ష్మి(21) రంపచోడవరం సమీపంలో ఉన్న తన స్నేహితురాలి పెళ్లికి ఈనెల 5న వెళ్లింది. పదో తేదీ(సోమవారం) ఉందయం తల్లికి ఫోన్‌చేసి రాజమండ్రి ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్నానని చెప్పింది. బావను పంపిస్తానని, అక్కడే ఉండాలని తల్లి చెప్పారు. ఆయన వెళ్లేసరికి రాజ్యలక్ష్మి వాంతులు చేసుకుంటోంది. బావ ప్రశ్నించగా పురుగుల మందు తాగానని చెప్పిందని ఫిర్యాదులో తల్లి వీరలక్ష్మి పేర్కొన్నారు.రాజ్యలక్ష్మిని ప్రభుత్వాస్పత్రికి తరలించగాచికిత్సపొందుతూ బుధవారం మరణించింది.

నివాస ప్రాంతాల మధ్య సెల్‌టవర్ నిర్మించవద్దు

అంబాజీపేట, జూన్ 12: వాకలగరువు చెరువుగట్టు ప్రాంతంలో నివాస ప్రాంతాల మధ్య సెల్ టవర్ నిర్మించవద్దని స్థానికులు ఆందోళన చేపట్టారు. టవర్ నిర్మాణం మొదలుపెట్టే సమయంలో స్థానికులు అడ్డుకుని సెల్ టవర్ నిర్మాణంతో స్థానిక ఉన్న ప్రజలు రేడియేషన్‌తో ఇబ్బందులు పడతారని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులకు వినతిపత్రాన్ని అందించారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.1,05,651 విరాళం

మామిడికుదురు, జూన్ 12: అప్పనపల్లి బాలబాలాజీ స్వామి నిత్యాన్నదాన పథకానికి బుధవారం పశ్చిమ గోదావరి జిల్లా తణుకు గ్రామానికి చెందిన బుద్దాల వెంకటేశ్వరరావు-సత్యవాణి దంపతులు రూ.1,05,651 విరాళం అందించారు. భక్త దంపతులకు స్వామివారి చిత్రపటం, ప్రసాదాన్ని సహాయ కమిషనర్ జి.మాధవి అందించి అభినందించారు. కార్యక్రమంలో బొక్కా సత్యంమూర్తి, బొంతు దుర్గాప్రసాద్, ఆలయ అర్చకుడు గొడవర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ యాత్రికులపై తీవ్రవాదుల దాడి అమానుషం

అమలాపురం టౌన్, జూన్ 12: జమ్మూకశ్మీర్‌లో వైష్ణోమాత ఆలయానికి వెళుతున్న హిందూ యాత్రికులపై తీవ్రవాదులు జరిపిన దాడిని నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో నిరసన తెలిపారు. రెండు నిమిషాలు మౌనం పాటించి కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భజరంగ్‌దళ్ రాష్ట్ర సహ ప్రముఖ్ శిరంగు నాయుడు, నగర ప్రముఖ్ ఊటుకూరి సాంబయ్య, గోళ్ల వీరబాబు, భీమనాథం రవికృష్ణ, కర్రి పార్థసారథి, యక్కల బ్రమేష్, దొంగ రామకృష్ణ, సుబ్రహ్మణ్యం, రంగబాబు పాల్గొన్నారు.



గడియార స్తంభం సెంటర్‌లో నిరసన తెలుపుతున్న భజరంగ్‌దళ్ నాయకులు

వ్యక్తి అనుమానాస్పద మృతి

రాజమహేంద్రవరం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తి అనుమానాస్పద మృతిపై బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ ఉమర్ తెలిపిన వివరాల ప్రకారం.. కరప మండలం కూరాడకు చెందిన శ్రీరామచంద్రమూర్తికి రాజమహేంద్రవరానికి చెందిన వరలక్ష్మీతో ఏడేళ్ల క్రితం వివాహం జరిగింది. ప్రస్తుతం స్పిన్నింగ్ మిల్ కాలనీలో నివాసం ఉంటున్నారు. శ్రీరామ్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. ఓ కార్ల షోరూంలో పనిచేస్తుండగా ఏడాది క్రితం శాటిలైట్ సిటీకి చెందిన దేవితో పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ క్రమంలో శ్రీరామ్ ఆమె వద్దనే ఎక్కువగా ఉంటున్నాడు. గత బుధవారం ఓ పాన్‌షాప్ నుంచి వరలక్ష్మికి ఫోన్ చేసి రమ్మన్నాడు. ఆమె వెళ్లగా అతడు గాయాలతో ఉన్నాడు. దీంతో ఆస్పత్రిలో చికిత్స చేయించి ఇంటికి తీసుకెళ్లింది. ఆదివారం ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగిరాలేదు. దీంతో దేవి ఇంటికే వెళ్లి ఉంటాడని వరలక్ష్మి భావించారు. అయితే టీడీసీ సెంటర్ సమీపంలోని రోడ్డుపై శ్రీరామ్ విగతజీవిగా పడి ఉన్నాడనే సమాచారంతో వరలక్ష్మి అక్కడికి చేరుకుంది. ఆమె ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ పేర్కొన్నారు.

తూర్పుగోదావరి

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

ఏజెన్సీ సమాచారం

బాబు ప్రమాణ స్వీకారంతో సంబరాలు



ఎటపాక: లక్ష్మీపురంలో కేక్ కటింగ్ చేస్తున్న జమాల్‌ఖాన్

ఎటపాక, జూన్ 12: రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు బుధవారం ప్రమాణ స్వీకారం సందర్భంగా గ్రామాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలను జరుపుకున్నారు. మండలంలోని అనేక మంది నాయకులు, కార్యకర్తలు ప్రమాణ స్వీకార కార్యక్రమంను వీక్షించేందుకు తరలివెళ్లారు. అనేక గ్రామాల్లో టీడీపీ నాయకులు కేక్ కటింగ్, స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. లక్ష్మీపురం గ్రామంలో ఆయుర్వేదిక్ వైద్యుడు జమాల్‌ఖాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. తోటపల్లి టీడీపీ సీనియర్ నాయకులు పూరేటి వెంకటేశ్వ రరావు నేతృత్వంలో కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు కణితి మధు, బండారు సత్యనారాయణ , తదితరులు పాల్గొన్నారు.

కూనవరంలో ..

కూనవరం, జూన్ 12 : చంద్రబాబునాయుడు మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో కూనవరంలో సంబరాలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు కేక్ కట్ చేశారు. అదేవిధంగా జనసేన కార్యకర్తలు సైతం కేక్ కట్‌చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో చెలకాని ఉమామహేశ్వరరావు, వెంకటలక్ష్మి, హెచ్.రాము, గద్దిపాటి ప్రసాద్, శివ, బాలకృష్ణ పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం ప్రత్యక్ష ప్రసారం

దేవీపట్నం, జూన్ 12: మండలంలోని వెలుగు కార్యాలయంలో సీఎం చంద్రబాబు ప్రమాణస్వీకారం లైవ్‌కోసం ఎల్‌ఈడీ స్ర్కీన్ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ కుంజం రాజామణి, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, టీడీపీ నాయకులు గేదెల పెద సుబ్బారావు, చిన సుబ్బారావు, దొడ్డ సింహాద్రి సీఎం చంద్రబాబు ప్రమాణస్వీరాన్ని వీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి విజయం సాధించి నూతన ప్రభుత్వం ఏర్పాటు చేసిన సందర్భంగా దేవీపట్నం గ్రామ సర్పంచ్ కుంజం రాజామణికి పంచాయతీ కార్యదర్శులు బుధవారం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో దేవిపట్నం గ్రామ కమిటీ అధ్యక్షుడు గేదల పెదసుబ్బారావు, చినసుబ్బారావు, దొడ్డ సింహాద్రి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

వై.రామవరంలో..

వై.రామవరం, జూన్ 12: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకార మహోత్సవాన్ని పురస్కరించుకుని అల్లూరిజిల్లా వై.రామవరంలో బుధవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సవాల్లో మునిగారు. మండలపార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి, మాజీ ఎంపీపీ గొర్లె శ్రీకాంత్ నాయకత్వంలో యువత బాణాసంచా పేల్చి బైక్ ర్యాలీలతో సందడి చేశారు. అనంతరం ఒకరికొకరు స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో జనసేన, టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొనారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకార ప్రత్యక్ష ప్రసారాన్ని బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ విజయసునీత ఆదేశాలతో అధికారులు ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేయగా ప్రజలు, అధికారులు కార్యక్రమాన్ని వీక్షించారు.

అడ్డతీగలలో..

అడ్డతీగల, జూన్ 12:అడ్డతీగల మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం సందర్భంగా అడ్డతీగల మండలంలో ఉత్సవాలు నిర్వహించారు. రాయపల్లి గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు జుజ్జువరపు శ్రీనివాస్‌చౌదరి ఆధ్వర్యంలో, టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామస్థుల ఆధ్వర్యంలో కేక్ కట్‌చేశారు. తొలుత సీనియర్ నాయకుడు జర్తా కామరాజు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. మాజీ వైస్ ఎంపీపీ శింగంశెట్టి ఆదిలక్ష్మీ, మాజీ సర్పంచ్ చెదల రమణారెడ్డి కేక్ కట్ చేశారు.

మోతుగూడెంలో..

మోతుగూడెం: ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. మోతుగూడెం అల్లూరు కాలనీలో టీడీపీ మహిళా కార్యకర్తలు బాణాసంచా కాల్చి కేక్‌కట్ చేశారు. ముఖ్యఅతిథిగా మోతుగూడెం టీడీపీ ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ కారం బాబులు, టీడీపీ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

సీఎం ప్రమాణ స్వీకారం తిలకించేందుకు లైవ్ కాస్టింగ్ ఏర్పాటు

రంపచోడవరం, జూన్ 12: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం తిలకించేందుకు రంపచోడవరంలో రెండుచోట్ల లైవ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని ఎంపీడీవో హరికృష్ణ తెలిపారు. నూతన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, క్యాబినేట్ మంత్రుల ప్రమాణ స్వీకారం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు ప్రత్యక్షంగా వీక్షించేలా చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో పి.అనంతమోహన్, సిద్దవెంకన్నబాబు, బాపిరాజు, సూరిబాబు, మోకా నాగేంద్ర వరప్రసాద్, పి.శ్రీనివాస్, వై.సుభాష్‌చంద్రబోష్ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న జమాల్‌ఖాన్



మురళీ పరమేష్ కుటుంబానికి సాయం

మోతుగూడెం, జూన్ 12: ఉండటానికి గూడులేదు ఆదుకోండి అని ఆంధ్రజ్యోతిలో బుధవారం వెలువడిన కథనానికి స్పందించి మురళి పరమేష్ కుటుంబాన్ని ఆదుకునే ప్రయత్నంలో భాగంగా చింతూరుకి చెందిన టీడీపీ నాయకులు, ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్ రూ.2వేలు నగదు, నిత్యావసర సరుకులను మురళి పరమేష్ కుటుంబానికి అందజేశారు. భవిష్యత్‌లో అతని కుటుంబానికి అండగా ఉంటానని ఇల్లు కట్టిస్తానన్నారు. కార్యక్రమంలో మోతుగూడెం ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు, వార్డు మెంబర్ చంద్రమ్మ, రాజి, ఓలయ్య, టీడీపీ మహిళా కార్యకర్తలు, ఏసుసేతు, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు పునరావాసం కల్పించాలి

● సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణ

ఎటపాక, జూన్ 12: రానున్న వరదల సీజన్‌లో పోలవరం ముంపు గ్రామాల నిర్వాసితులకు పరిహారంతోపాటు పునరావాసం కల్పించాల ని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణ అన్నారు. బుధవా రం గన్నవరం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరి వరదలను దృష్టిలో ఉంచుకుని, ముంపు ప్రభావంలేని గ్రామాల్లో బఫర్ స్టాక్‌ను వరదల సమయంలో తరలిం చేందుకు లాంఛీలను సిద్ధంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకో వాలని కోరారు. వరద ముంపునకు ముంపు గ్రామాల ప్రజలకు టార్పాలిన్లు, కొవ్వొత్తులు, బరకాలు సిద్ధంగా ఉంచాలన్నారు. గతంలో 2022లో సంభవించిన వరదలను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విష్ణుమూర్తి, సీపీఐ నాయకురాలు కందుకూరి స్వర్ణ, నాయ కులు ఎలిశాల నాగరాజు, ఎంపీటీసీ కంటే రాజు, వాసం రాము, మాజీ ఎంపీటీసీ పి.ముత్తయ్య పాల్గొన్నారు.

మలేరియా నివారణకు చర్యలు చేపట్టాలి: పీవో

రంపచోడవరం, జూన్ 12: ఏజెన్సీలో మలేరియా నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ జ్వర పీడితులు రక్తనమూనాలు సేకరించి చికిత్సను అందించాలన్నారు. ప్రతి ఇంటి, పాఠశాల్లో మలేరియా దోమల నివారణ మందును స్ప్రేయింగ్ చేయాలన్నారు. పాఠశాలల్లోని తాగునీరు శాంపిల్స్ తీసుకుని నివేదికలు సమర్పించాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో రఘునందన్, ఇన్‌చార్జి డీడీ తేజశ్విని, ఎంపీడీవో హరికృష్ణ, జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ డేవిడ్, ఏటీడబ్ల్యూవో రామతులసి, ఎంఈవో రామకృష్ణ, ఎంపీహెచ్‌వోలు పీటర్, డేవిడ్, డీఈ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే

నేటి నుంచి లేపాక్షిలో హ్యాండీ క్రాఫ్ట్స్ ఎగ్జిబిషన్

రాజమహేంద్రవరం కల్చరల్ జూన్ 12: ఈ నెల 13నుంచి 17వ తేదీ వరకు గోకవరం బస్టాండ్ సమీపంలోని లేపాక్షి హ్యాండీ క్రాఫ్ట్ ఎంపోరియంలో వివిధ రకాల హ్యాండీ క్రాఫ్ట్ వస్తువుల ఎగ్జిబిషన్ జరుగుతుందన్నారు. కొండపల్లి వస్తు వులు, ఏటికొప్పాక బొమ్మలు, క్రోచెట్ లేసులు, లేదర్ పప్పెట్లు, కళంకారీ చీరలు, వీటితో పాటు హస్తకళ వస్తువులు, చేనేత వస్త్రాలు లభిస్తాయన్నారు. వినియోగదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లేపాక్షి నగర మేనేజర్ జి.మౌనిక కోరారు.



రాజమహేంద్రవరంలో కార్యక్రమం తిలకిస్తున్న దృశ్యం



బిక్కవోలులో బాణసంచా కాలుస్తున్న కార్యకర్తలు



కడియపులంకలో నాయకుల సంబరాలు



చినకొండేపూడిలో కేక్ కట్‌చేస్తున్న కూటమి నాయకులు

కూటమి సంబరాలు

- ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం
- పలుచోట్ల స్ర్కీన్లు ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారం
- వీక్షించిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
- అనంతరం కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి వేడుకలు

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 12 : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ నాలుగో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో రాజమహేంద్రవరంలో విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటా యి. రాజమహేంద్రవరంలో ప్రజలు, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నాయకులు పలు సెంటర్లలో వేడుకలు చేశారు. రాజమహేంద్రవరంలో ఆనంకళా కేంద్రం, సుబ్రహ్మణ్యమైదానం, పుష్కరాలరేవు, లూథరన్ స్కూల్, ఏవీఏ రోడ్డు రామాలయం సెంటర్, కంబాలచెరువు హైటెక్ బస్టాండ్, ఏసీ గార్డెన్స్ మునిసిపల్ కల్యాణ మండపం, మునిసిపల్ స్టేడియం, క్వారీ సెంటర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్ర్కీన్లలో ప్రమాణ స్వీకారోత్సవాలను ప్రజలు తిలకించారు. ఎల్‌ఈడీ స్ర్కీన్ల వద్ద ప్రజలు ఆనందంతో జై చంద్రబాబు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ముంద చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం రాష్ట్ర మంత్రి వర్గం నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ప్రమాణస్వీకారోత్సవాన్ని తిలకించేందుకు ఉదయం నుంచి జనం టీవీలకు అతుక్కుపోయారు. కొంతమంది ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వివిధ పనులు చేసుకునే వారు బుధవారం సెలవు తీసుకుని కుటుంబసమేతంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల ప్రమాణస్వీకారోత్సవాన్ని తిలకించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నాయకులు ప్రజలకు స్వీట్లు పంచి ఆనందం పంచుకున్నారు. బాణసంచా కాల్చారు.

బిక్కవోలు: బిక్కవోలులో కూటమి నాయకుల ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీ ఎత్తున బాణసంచా కాల్చారు. స్థానిక కాపుల కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన భారీ స్ర్కీన్‌లో అధిక సంఖ్యలో గ్రామస్థులు కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం అందరికీ స్వీట్లు పంచారు. కార్యక్రమంలో పల్లి వాసు, పాలచర్ల శివప్రసాద్‌చౌదరి, సింగారపు రామారావు, గొర్రెల త్రిమూర్తులు, చాగంటి సాయిబాబారెడ్డి, నూతంగి శ్రీను పాల్గొన్నారు. పందలపాకలో పడాల చినబుజ్జి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి అందరికీ తినిపించారు. ఊలపల్లిలో పవన్‌కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో జనసైనికులు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఇందల వీరబాబు, తొండాపు సురేష్‌కుమార్‌రెడ్డి, గేదెల సత్తిబాబు పాల్గొన్నారు. బలభద్రపురంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో సుబ్బారెడ్డి, కనకప్రసాద్‌రెడ్డి, వీర్రాఘవరెడ్డి, బుజ్జిలను క్వారీ లారీ ఓనర్లు సత్కరించారు.

కడియం: కడియంలో టీడీపీ మండలాధ్యక్షుడు వెలుగుబంటి నాని ఆధ్వర్యంలో ఎల్‌ఈడీ స్ర్కీన్‌లను ఏర్పాటు చేశారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, కందుల దుర్గేష్ ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో కడియంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పవన్ అభిమానులు కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కడియపులంకలో టీడీపీ రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ ఆధ్వర్యంలో కేకు కట్ చేశారు. బాణసంచా కాల్చి, స్వీట్లు పంచారు. రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు.

సీతానగరం: మండలంలోని చినకొండేపూడిలోని జీవీకే ఫంక్షన్ హాల్‌లో కూటమి నాయకులు కేక్ కట్ చేసి ఆనందాన్ని వ్యక్తంచేశారు. అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్ర్కీన్‌లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఉద్యోగులు, కూటమి నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. క్యాక్రమంలో గద్దే వెంకట కృష్ణచౌదరి,(నల్లి) పోలిన కృష్ణ, గెడ్డం తిమ్మారావు, పెండ్యాల అవిస్వామి, కలగర బాలకృష్ణ, మునికూడలి సునీత, చెరుకూరి ఫణి, ఘంటా రామకృష్ణ పాల్గొన్నారు.

అనపర్తి: అనపర్తిలోని తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ కళావేదికలో ఏర్పాటు చేసిన స్ర్కీన్ ద్వారా అధిక సంఖ్యలో వీక్షించారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం అనంతరం నల్లమిల్లి మనోజ్‌రెడ్డి కేక్ కట్ చేశారు. అలాగే గాంధీ బొమ్మ సెంటర్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమాల్లో తమలంపూడి సుధాకరరెడ్డి, సత్తి దేవదానరెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, సిరసపల్లి నాగేశ్వరరావు, సత్తి దేవదానరెడ్డి, మల్లిడి శ్రీనివాసరెడ్డి, నూతిక బాబూరావు, ఒంటిమి సూర్యప్రకాష్, గౌతమి, కర్రి శేషారత్నం, పోతంశెట్టి సుబాషిణి, సిరసపల్లి లక్ష్మి పాల్గొన్నారు.

రాజానగరం: మండల కేంద్రమైన రాజానగరంలోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రమాణ స్వీకార వేడుకలను టీడీపీ-జనసేన-బీజేపీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో సీఎం చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని బాణసంచా కాల్పుల నడుమ ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. కార్యక్రమంలో అభిమానులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రంగంపేట: రంగంపేటలోని ఆర్యవైశ్య కల్యాణ మండపం, వడిశలేరులోని కాకతీయ కళ్యాణ మండపం ఏర్పాటు చేసిన డిజిటల్ స్ర్కీన్‌పై కూటమి ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతోపాటు స్థానికులు తిలకించి ఆనందించారు. ఇదిలా ఉండగా ప్రమాణ స్వీకారం సందర్భంగా మండలంలోని ముకుందవరంలో సచివాలయం భవనానికి కూటమి నాయకులు పెయింటింగ్ వేయించి నూతన ప్రభుత్వానికి స్వాగతం పలికే విధంగా తయారు చేశారు.

రాజమహేంద్రవరం రూరల్: మండలంలోని బొమ్మూరు, హుక్కుంపేట, పిడింగొయ్యి, కవలగొయ్యి, కొంతమూరు, కోలమూరు, రాయుడుపాకలు, తొర్రేడు, వెంకటనగరం, కాతేరు గ్రామాలతో పాటు రాజమహేంద్రవరం వార్డుల్లో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్ర్కీన్ల వద్దకు ప్రజలు చేరుకుని ఉదయం నుంచి ప్రమాస్వీకారం ప్రక్రియ పూర్తయ్యేవరకు ఆసక్తిగా తిలకించారు. అనంతరం స్వీట్లు తినిపించుకున్నారు. బాణసంచా కాల్చి సందడి చేశారు. బొమ్మూరు నరసింహరాజు కల్యాణ మండపం, హుక్కుంపేట గోదావరి రుచులు ఫంక్షన్ హాలు, కోలమూరు పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్ర్కీన్లలో ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రజలు తిలకించారు. అలాగే ధవళేశ్వరంలో గాలి సుబ్బరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుబ్బరాజు దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికులు, పాస్టర్లు వేడుక జరిపారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. సీఎం చంద్రబాబు, మంత్రులు పవన్‌కళ్యాణ్, కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిలకు అభినందనలు తెలిపారు. లావేటి సుదర్శన్, గాలి గోవిందరావు, గాలి హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోరుకొండ: మండలంలోని 21 గ్రామాల్లో కూటమి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకార మహోత్సవం తిలకించేందుకు మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అలాగే ఆయా గ్రామాల్లో కూటమి నాయకులు ఎన్టీఆర్ విగ్రహాల వద్దకు చేరి సంబరాలు జరుపుకుని స్వీట్లు పంచారు. కోరుకొండ చెరుకూరి విద్యాలయం వద్ద నాయకులు వేడుక చేసుకున్నారు.



అనపర్తిలో కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ప్రజలు



రాజానగరంలో..



రంగంపేటలో..



ధవళేశ్వరంలో సుబ్బరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంబరాలు

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను బతికించాలి

- ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు డేనియల్ బాబ్

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 14: నిర్వీర్యమై పోతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను బతికించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు డేనియల్ బాబ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థికభారంతో కొట్టుమిట్టాడుతున్న ఉన్నత పాఠశాల వ్యవస్థను సైతం గాడిలో పెట్టాలని కోరుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వంలో పాఠశాల విద్యకు దిశానిర్దేశం జరుగుతుందని ఆశిస్తున్నామని, ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల వెతలు తీరుతాయని చాలా నమ్మకంతో ఉన్నామని తెలిపారు. తొలి సంతకం డీఎస్సీపైనే అనేది స్వాగతించాల్సిన విషయమే అయినా 117 జీఓ రద్దు చేసి 3, 4, 5 తరగతులను వెనక్కిపంపి, అమ్మకు వందనం పథకం కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే పరిమితం చేస్తేనే మెగా డీఎస్సీకి ఫలితం ఉంటుందని పేర్కొన్నారు. ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు, ఆర్థిక కార్యదర్శి అర్జునుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి

రాజమహేంద్రవరం అర్బన్/కల్చరల్ , జూన్ 12: ఉచిత విద్య విషయంలో విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయని పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.రాజా డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ఆర్‌టీఈ ఉచిత విద్య 12(1) సీ ద్వారా దరఖాస్తు చేసుకుని 1వ తరగతిలో ఉచిత ప్రవేశాలు పొందిన వారికి వెంటనే సీట్లు కేటాయించాలని తెలిపారు. ప్రవేశాలకు ఇబ్బంది పెడుతున్న స్కూళ్ల యాజమాన్యాలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా విద్యా హక్కు చట్టం అన్ని స్కూళ్లలో అమలు జరిగేలా చూడాలని పేరెంట్స్ కమిటీ చైర్మన్ కొమ్మన సత్తిబాబు,సెక్రటరీ ఎ.సత్తిబాబు అన్నారు. పేద విద్యార్థులకు ఆన్‌లైన్‌లో సీటు వచ్చినా కొన్ని పెద్ద స్కూళ్లు అమలు చేయడం లేదన్నారు. సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.రవికుమార్, ట్రెజరర్ కె.శ్రీదేవి, వైస్ ప్రెసిడెంట్ ఎ.నగేష్,జాయింట్ సెక్రటరీ ఎం.దుర్గాభాస్కర్ ,అడిషనల్ ట్రెజ రర్ తేజస్వి,చీఫ్ అడ్వైజర్ పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉచిత విద్యా విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం నాయకులు

చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం వీక్షణ



గోకవరం, జూన్ 12: ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకరోత్సవాన్ని ప్రజలు ఎల్‌ఈడీ భారీ స్ర్కీన్‌లపై బుధవారం కోలాహలంగా తిలకించారు. మండలంలోని కొత్తపల్లి ఆదర్శ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన లైవ్ స్ర్కీన్ ద్వారా ప్రజలు, వివిధ శాఖల అధికారులు చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా జై అమరావతి, జై నెహ్రూ, జై చంద్రబాబు అంటూ నినాదాలతో హోరెత్తించారు.

21న గౌతమి ఘాట్‌లో యోగా శిక్షణ

రాజమహేంద్రవరం కల్చరల్ జూన్ 12: గౌతమి ఘాట్‌లో శుక్రవారం ఉదయం 6 గంటలకు యోగాడే కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామని గౌతమీఘాట్ వాకర్స్ అండ్ యోగా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బుధవారం తెలిపారు.

బీసీ హాస్టళ్లలో సమస్యలపై సమావేశం

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 12: నూతన విద్యాసంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రాజమహేంద్రవరం సిటీ పరిధిలోని బీసీ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు, అవసరమైన మౌలిక సదుపాయాలపై జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి సత్యరమేష్ బుధవారం అందరు హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయా హాస్టళ్లలో గుర్తించిన సమస్యలపై ఒక నివేదిక రూపొందించారు. రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ బీసీ హాస్టళ్ల అధికారులతో గురువారం నిర్వహించనున్న సమావేశం నేపథ్యంలో అధికారులు ఒక నివేదిక అందజేయనున్నారు. ప్రధానంగా హాస్టళ్లలో సమస్యలను గుర్తించారు. సమావేశంలో డీఈ జయకుమార్, హెచ్‌డబ్ల్యువోలు ఎం.సుబ్బారావు, పి.శ్రీను, రఘురామ్, సుకూర్, సుందరమ్మ, సౌజన్య, సత్యకుమారి, కాత్యాయిని తదితరులు పాల్గొన్నారు.

శంకరమఠం ధర్మాధికారిగా బాలాజీ



బాలాజీకి అభినందనలు తెలుపుతున్న శృంగేరీ పీఠం శాస్త్రపండితులు

రాజమహేంద్రవరం కల్చరల్ జూన్ 12: రాజమండ్రి శృంగేరీ శంకర మఠం ధర్మాధికారిగా శ్రీ వేలూరి వెంకట్రామయ్య(బాలాజీ) నియమితుల య్యారు. శృంగేరీలోని శారదా పీఠంలో బుధవారం విధుశేఖర భారతి మహా స్వామీజీ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను అందు కున్నట్టు బాలాజీ తెలిపారు. శృంగేరీ పీఠం శాస్త్ర పండితులు, మహామహో పాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి,ఇతర మఠాధికారులు, బాలాజీ దంపతులకు అభినందనలు తెలిపారు.దశాబ్దాల పాటు రాజమండ్రి శృంగేరీ శంకర మఠం ధర్మాధికారిగా వ్యవహరించిన న్యాయవాది మామిడన్న శేషగిరిరావు ఇటీవల మృతిచెందడంతో ఈ నియామకం జరిగింది.

జక్కంపూడి కుటుంబానికి ముద్రగడ పరామర్శ

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 12: జక్కంపూడి చిన్ని కుటుంబాన్ని కాపుఉద్యమనేత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం పరామర్శించారు. ఇటీవల జక్కంపూడి చిన్ని మృతిచెందడంతో ఆయన కుటుంబీకులను బుధవారం పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్ని కుమారుడు జక్కంపూడి రాహుల్ దత్తాకు ధైర్యం చెప్పారు.మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, జక్కంపూడి ప్రకాష్, జక్కంపూడి కృష్ణ, వాసిరెడ్డి సత్యనారాయణ, తోట బాబ్జి, సుధా, హర్ష, గంగారాం, సురేష్, సతీష్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

15న ఆర్ట్స్ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్స్

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 12: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఈనెల 15న క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర ఆర్‌కే ఒక ప్రకటనలతో తెలిపారు. బహుళజాతి సంస్థ ఎంఎస్ఎన్ ల్యాబ్స్‌లో టెక్నికల్ ట్రైనీ పోస్టులకు ఎంపికలు జరుగుతాయని, ఈ పోస్టులకు పురుష విద్యార్థులు మాత్రమే అర్హులని తెలిపారు. 2023-24 లో ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ, ఎంఎల్‌టీ (బ్రిడ్జికోర్సు), 10వ తరగతిలో 60 శాతం మార్కులు, ఇంటర్మీడియట్‌లో ఒకేసారి పాసైన వారు 20 ఏళ్లలోపు ఉండాలని తెలిపారు. ఆసక్తికలిగిన విద్యార్థులు ఆ రోజున ఉదయం 9.30 గంటలకు ఒరిజినల్, జిరాక్సు కాపీలు, పాస్‌పోర్టు ఫోటోలతో క్యాంపస్ సెలక్షన్స్‌కు హాజరుకావాలన్నారు.

ప్రజారంజక పాలన అందించాలి : పురందేశ్వరి

అనపర్తి, జూన్ 12: రాష్ట్రంలో కూటమి భాగస్వామ్యంతో కలసికట్టుగా ప్రజారంజక పాలన అందిస్తూ బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పిలుపునిచ్చారు. బుధవారం విజయవాడలోని పార్టీ పదాధికారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పురందేశ్వరిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, బీజేపీ ఎమ్మెల్యేలతో బాటు నాయకులు పాల్గొన్నారు.

అమిత్‌షాకు స్వాగతం పలికిన నల్లమిల్లి

ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యేందుకు ఢిల్లీ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం రాత్రి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు నల్లమిల్లిని అమిత్‌షాకు పరిచయం చేశారు.

పేద విద్యార్థులకు నిత్యావసరాలు

రాజమహేంద్రవరం కల్చరల్ జూన్ 12: కోటిలింగాలపేట పందిరి మహదేవుడు సత్రంలో స్మార్త విద్యను నేర్చుకుంటున్న 30 మంది విద్యా ర్థులకు సాయం అందజేశారు. శ్రీవెంకటేశ్వర ఫైనాన్స్ అధినేత రావిపాటి మదనగోపాల్ భార్య సీతామహాలక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా 55 వేలు విలువైన నెలరోజులకు సరిపడా నిత్యావసరాలను అందజేశారు.

సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యుల రాజీనామాలు

కోరుకొండ, జూన్ 12: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంపూర్ణ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయ సొసైటీలకు నామినేటెడ్ చైర్‌పర్సన్‌లు, త్రిసభ్య కమిటీ సభ్యులు రాజీనామాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచనల మేరకు అన్ని నామినేటెడ్ పోస్టుల రాజీనామాల పర్వం ప్రారంభమైంది. దీనిలో భాగంగా కోరుకొండ, బూరుగుపూడి, దోసకాయలపల్లి సొసైటీలకు ఐదేళ్లుగా ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సభ్యులు రాజీనామాలు చేశారు. ఈ మేరకు కోరుకొండ త్రిసభ్య కమిటీ చైర్‌పర్సన్ మారిశెట్టి తేజో వీరన్ననాయుడు, సభ్యులు జాజుల నాగేశ్వరరావు, సానబోయిన మణి మల్లేశ్వరి తమ రాజీనామా పత్రాలను సొసైటీ సీఈవో సుధాకర్‌వర్మకు అందజేశారు. అలాగే బూరుగుపూడి సొసైటీ చైర్‌పర్సన్ బుడ్డిగ సత్యనారాయణ, త్రిసభ్య కమిటీ సభ్యులు వారి రాజీనామాలను సీఈవో ఈదల సుదర్శనరావుకు అందజేశారు. దోసకాయలపల్లి త్రిసభ్య కమిటీ చైర్‌పర్సన్ గొల్లవిల్లి మురళి, ఇతర సభ్యులు తమ రాజీనామాలను సొసైటీ సీఈవో శివకు అందజేశారు. అయితే మండలంలో వివాదాస్పదమైన శ్రీరంగపట్నం సొసైటీకి సంబంధించిన త్రిసభ్య కమిటీ రాజీనామా పత్రాలు అందజేయాల్సి ఉందని సిబ్బంది పేర్కొన్నారు.

మంత్రి దుర్గేష్‌ను కలిసిన బత్తుల



కోరుకొండ, జూన్ 12: రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న నిడదవోలు ఎమ్మెల్యే కందుల దుర్గేష్‌ను రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ బుధవారం కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

సినిమా గైడ్

(రాజమహేంద్రవరం)

శ్యామల	సత్యభామ
సూర్యామినీ	ముంజ్యా
సూర్యాప్యాలస్	బ్యాడ్ బాయ్స్
స్వామి	భజే వాయువేగం
శివజ్యోతి	రక్షణ
అనుశ్రీ(సాయికృష్ణ)	మనమే
రాజా	బ్యాడ్ బాయ్స్
ఊర్వశి	ఆ ఒక్కటీ అడక్కు
రంభ	లవ్ మీ, ప్రేమించొద్దు
మేనక	బాక్
అప్సర	గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
కుమారి	గంగం గణేశా
వీఎస్ మహల్(నామవరం)	గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
మురళీకృష్ణ(ధవళేశ్వరం)	గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
వెంకటసూర్య(కడియం)	మనమే
సత్యగౌరి (అనపర్తి)	బాక్
సూర్యశ్రీ (అనపర్తి)	ఆ ఒక్కటీ అడక్కు
ఫార్చ్యూన్ సినిమాస్(రాజానగరం)	మనమే
రామకృష్ణ(కోరుకొండ)	
గీతాసినిమాస్ (సీతానగరం)	
శ్రీనివాస (గోకవరం)	కృష్ణమ్మ
టీడీ సినీ మ్యాక్స్ (గోకవరం)	కింగ్‌డమ్ ఆఫ్ ద ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్
లలితామహల్(రంపచోడవరం)	గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
నవయుగ(చింతూరు)	ఆ ఒక్కటీ అడక్కు

గోదావరిలో కృష్ణా జిల్లా ఈవోపీఆర్డీ మృతదేహం 6

ప్రైవేట్ ఉద్యోగి అనుమానాస్పద మృతి

మూడు జిల్లాలకు.. మూడు



డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



కందుల దుర్గేష్




వాసంశెట్టి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ముగ్గురిని మంత్రి పదవులు వరించాయి. ముందుగా ఊహించినట్టుగానే జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు డిప్యూటీ సీఎం పదవి లభించింది.. ఇక నిడదవోలు నియోజకవర్గం నుంచి జనసేన నాయకుడు కందుల దుర్గేష్‌కు చోటు దక్కింది.. రామచంద్రపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన వాసంశెట్టి సుభాష్‌ను అనూహ్యంగా మంత్రి పదవి వరించింది.. ఈ ముగ్గురూ తొలిసారే ఎమ్మెల్యేలుగా ఎన్నికవడం గమనార్హం. కాకినాడ, తూర్పు గోదావరి, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల నుంచి ముగ్గురు మంత్రులుగా ఎన్నికవడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కూటమి నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే పార్టీలోని సీనియర్లు మాత్రం గుర్రుగా ఉన్నారు.

- డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్
- కేబినెట్‌లో దుర్గేష్, సుభాష్‌లకు చోటు
- ముగ్గురూ తొలిసారిగా ఎమ్మెల్యేలు
- సామాజికవర్గాల వారీగా కేటాయింపు
- మూడు జిల్లాలకు ముగ్గురు మంత్రులు
- శాఖల కేటాయింపుపై ఎదురుచూపులు
- సీనియర్లకు దక్కని మంత్రి పదవులు

పవర్ స్టార్



(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

ముఖ్యమంత్రి చంద్రబాబు కేబినేట్‌లో జిల్లాకు మరోసారి పెద్దపీట లభించింది.మంత్రివర్గ కూర్పులో ఐదేళ్ల తర్వాత మళ్లీ జిల్లాకు డిప్యూటీ సీఎం పదవి లభించింది. పిఠాపురం ఎమ్మెల్యేగా విజయం సాధించిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను డిప్యూటీ సీఎంగా పదవి వరించింది. ఈ మేరకు బుధవారం పవన్ డిప్యూటీ సీఎం హోదాలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన పవన్ మంత్రిగాను బాధ్యతలు స్వీకరించడంతో అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ఆనందం మిన్నంటుతోంది.జనసేన అధినేత పవన్‌కల్యాణ్ రాజకీయంగా ఈ ఎన్నికల్లో కాకినాడ జిల్లాపై పూర్తిస్థాయిలో దృష్టిసారించారు.తన వారాహి రాజకీయ యాత్రను జిల్లా నుంచే ప్రారంభించారు.2019 ఎన్నికల్లో భీమవరం,గాజువాక స్థానాల నుంచి పోటీచేసి ఓటమి పాలవడంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా ఎమ్మెల్యేగా గెలిచి శాసనసభలో అడుగుపెట్టాలని పవన్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. సామాజికపరంగా,అభిమానులపరంగా అనువుగా ఉన్న పిఠాపురాన్ని ఎంచుకుని పోటీచేశారు.పవన్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.72వేలకుపైగా మెజార్టీ ఇచ్చారు.దీంతో పవన్ తొలిసారిగా ఎమ్మెల్యే అ య్యారు. కూటమి విజయంలో కీలకపాత్ర పోషించడంతో జనసేనకు మంత్రి పదవులు లభించాయి. ఇప్పుడు అందరి దృష్టి పవన్‌పైనే నెలకొంది. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే 14 అంశా ల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని పవన్ తన అజెండాలో ప్రకటించారు.ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం హోదాలో పవన్ తన పనితీరు ఎలా చూపిస్తారనేది ఆసక్తిగా మారింది.ప్రస్తుతం పవన్ చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి.వీటిని పూర్తి చేసి కొత్తవి అంగీకరించకుండా జిల్లాపై పూర్తి స్థాయిలో దృష్టిపెడతారని చెబుతున్నారు.

ఆ రెండూ రెండో సారే..

పవన్ డిప్యూటీ సీఎం హోదాలో మంత్రి అయిన నేపథ్యంలో పిఠాపురం నియోజకవర్గానికి ఎన్నో ఏళ్ల తర్వాత మళ్లీ కీలకమైన గుర్తింపు వచ్చినట్లయింది. 1992లో కాంగ్రెస్ తరపున ఈ నియోజకవర్గం నుంచి కొప్పన మోహనరావు ఎమ్మెల్యేగా రెండోసారి నెగ్గి కోట్ల విజయభాస్కరరెడ్డి మంత్రి వర్గంలో అటవీశాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత మళ్లీ ఇన్నేళ్ల తర్వాత నియోజకవర్గానికి మంత్రి పదవి లభించింది. డిప్యూటీ సీఎం పదవి హోదా తొలిసారి నియోజకవర్గానికి లభించింది. మరో పక్క డిప్యూటీ సీఎం పదవి రెండోసారి జిల్లాకు లభించినట్లయింది. 2014లో ఏర్పడ్డ టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు మంత్రివర్గంలో పెద్దాపురం ఎమ్మెల్యేగా విజయం సాధించిన నిమ్మకాయల చినరాజప్పకు డిప్యూటీ సీఎం హోదాలో హోంమంత్రి అయ్యారు. ఐదేళ్ల తర్వాత ఇప్పుడు అదే టీడీపీ ప్రభుత్వంలో పవన్ రూపంలో జిల్లాకు డిప్యూటీ సీఎం పదవి వచ్చింది. మాజీ మంత్రులు యనమల,రాజప్ప, సీనియర్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తదితరులు మంత్రి పదవికి అవకాశం ఉంటుందేమోనని భావించారు. కూటమి ప్రభుత్వంలో భాగంగా పదవులు ఇవ్వాల్సి రావడంతో టీడీపీకి వచ్చే మంత్రి పదవుల్లో కొంత కోత పడింది. జిల్లాలో టీడీపీ సీనియర్ ఎమ్మె ల్యేలకు మంత్రి పదవి దూరమైంది.పార్టీలో కొత్త రక్తాన్ని ఎక్కించాలనే విధా నంలో భాగంగా ఈ దఫా సీనియర్లకు ఛాన్స్‌లు దక్కలేదు.

నిడదవోలుకు.. తొలి మంత్రి

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

కందుల దుర్గేష్‌ను అదృష్టం వరించింది..చంద్రబాబు మంత్రివర్గంలో జిల్లా నుంచి నిడదవోలు జనసేన ఎమ్మెల్యే కందుల దుర్గేష్ అవకాశం దక్కింది.జిల్లా నుంచి సీనియర్ నేతలు,కొత్తవారూ మంత్రి పదవులు ఆశించారు. కానీ కందుల దుర్గేష్ ఒక్కరికే జిల్లా నుంచి అవకాశం దక్కింది. తాత రాజమ హేంద్రవరం మాజీ ఎమ్మెల్యే, మూడు సార్లు మునిసిపల్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన పోతుల వీరభద్రరావు వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చారు. విద్యార్థి నాయకుడిగా జీవితం ఆరంభించిన దుర్గేష్ అంచలం చెలుగా ఎదిగారు. కాపు సామాజిక వర్గానికి చెందిన దుర్గేష్ అన్ని సామాజికవర్గాల్లో మంచి వాడిగా పేరుతెచ్చుకోవడం గమనార్హం. ఎన్నికల సంగ్రామంలో ఉండగా ఆయన సతీమణి అనారోగ్యంతో మృతి చెందారు.ఎన్నికల ప్రచారంలో ఉండగా ఆయన తల్లి కాలం చేశారు. ఆ కష్టాలను దిగమింగుకుని ప్రజలతో మమేకమై వారి మనసులు చూరగొన్నారు. జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా ఉన్న ఆయన రాజమ హేంద్రవరం రూరల్ నుంచి జనసేన టికెట్ ఆశిం చారు. అయితే టీడీపీ సీనియర్ నాయకుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉండడంతో దుర్గేష్‌కు అవకాశం దక్క లేదు. దీంతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ టీడీపీ అధినేత చంద్రబాబుతో సంప్రదించి నిడదవోలు నుంచి పోటీ చేయించారు. దుర్గేష్‌కు కొత్త నియోజకవర్గమైనా ఒంటరిగా వెళ్లి ఓటర్ల మనసు చూరగొని విజయం సాధించగలిగారు.అనుహ్యంగా ఎమ్మెల్యేగా విజయం సాధించడమే కాకుండా ఏకంగా ఇవాళ చంద్రబాబు కేబినెట్‌లో మంత్రి పదవి సాధించారు.జిల్లాలో ఏకైక మంత్రిగా తెర మీదకు వచ్చారు.ఆయనకు మంత్రి పదవి దక్కడంతో జిల్లా వ్యాప్తంగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గత ఎన్నికల్లో రూరల్ నుంచి పోటీ చేశారు.ఈసారి పొత్తుల వల్ల ఆయనను నిడదవోలు నుంచి పోటీ పెట్టగా, ఎమ్మెల్యేగా ఎన్నికడంతో పాటు మంత్రి కూడా అయ్యారు.

నిడదవోలుకు తొలి మంత్రి

నిడదవోలు నియోజకవర్గం 2009 ముందు జరిగిన పునర్విభజనలో ఏర్పడింది. అప్పటి వరకూ ప్రస్తుతం ఉన్న నిడదవోలు మండలం కొవ్వూరులో, ఉండ్రాజవరం మండలం తణుకు నియోజకవర్గం, పెరవలి మండలం పెను గొండ నియోజకవర్గంలో ఉండేవి. ఈ మూడు మండలాలు కలిపి ఏర్పడిన నిడదవోలు నియోజకవర్గానికి తొలిసారిగా మంత్రి పదవి దక్కడం గమనార్హం.

నూతన అధ్యాయానికి నాంది

కందుల దుర్గేష్, మంత్రి



కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం లభించడం నా అదృష్టం. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి వర్గంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన బుధవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది.ఆ దుర్మార్గ పాలనకు ప్రజలు అంతం పలికారు. నూతన అధ్యాయానికి నాంది పలికారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అనుభవం కలిగిన చంద్రబాబు యుక్తి, శక్తిమంతుడైన పవన్‌శక్తి, ప్రధాని మోదీ స్ఫూర్తితో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకుని వెళ్లవలసి ఉందన్నారు. అభివద్ధి, సంక్షేమం సమపాలనతో ముం దుకెళతామన్నారు. నిడదవోలు నియోజకవర్గాన్ని గత పాలకులు నిర్లక్ష్యం చేశారు. కొత్త జిల్లానూ, ఉమ్మడి జిల్లాలను కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేశా రు. మనకు పోలవరం పూర్తి కావడం అత్యవసరం. రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాలు కూడా అవసరమని స్పష్టం చేశారు.

సుభాష్‌కు కలిసొచ్చిన అదృష్టం..



(అమలాపురం-ఆంధ్రజ్యోతి)

ఒక కార్యకర్త మంత్రి అయ్యారు.. అదృష్టం కలిసి వస్తే ఎవరూ అడ్డుకోలేరనే దానికి సుభాష్ సంఘటనే ఒక ఉదాహరణ. అమలాపురానికి చెందిన వాసంశెట్టి సుభాష్ మూడు నెలల కిందట మండపేటలో తెలుగుదేశం పార్టీలో చేరారు. రామచంద్రపురం స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి ఘన విజయం సాధించారు. ఎమ్మెల్యే ఎన్నికైన కొన్ని రోజుల్లోనే చంద్రబాబు మంత్రివర్గంలో స్థానం లభించింది. సామాజికవర్గ సమీకరణల నేపథ్యంలో సుభాష్‌ను పదవి వరించింది. సుభాష్ వైసీపీలో ఒక సాధారణ కార్యకర్త వైసీపీ విధానాలు నచ్చకపోవడం.. నాటి మంత్రి పినిపే విశ్వరూప్‌తో పొసగకపోవడంతో పార్టీ దూరమయ్యారు. అనంతరం సుభాష్ తన రాజకీయ జీవితాన్ని కీలకంగా మలుపు తిప్పుకోగలిగారు. మండపేట ప్రచారానికి వచ్చిన చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన సుభాష్ వెంటనే రామచంద్రపురం నుంచి బరిలో దిగారు. నియోజకవర్గం కొత్తదైనా రాజకీయ దిగ్గజాలు ఉన్న నియోజకవర్గంలో వ్యూహాత్మకంగా ముందుకు సాగుతూ టీడీపీ అభ్యర్థిగా ఘన విజయం సాధించారు. అనూహ్యంగా చంద్రబాబు మంత్రివర్గంలో కోనసీమ జిల్లా నుంచి స్థానం లభించిన ఏకైక వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. కోనసీమ జిల్లాలో ఇద్దరు కీలక ఎమ్మెల్యేలకు మంత్రి వర్గంలో స్థానం లభిస్తుందని కొన్ని రోజులుగా ప్రచారం జరిగింది. కానీ సామాజికవర్గాల సమతూకంలో భాగంగా వారికి మంత్రి పదవులు రాలేదని తెలుస్తోంది. కూటమి గెలుపులో జనసేన కీలక పాత్ర పోషించింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో జనసేన కోటాలో రెండు మంత్రి పదవులు పవన్‌కల్యాణ్, కందుల దుర్గేష్‌లకు వెళ్లాయి. దీంతో వారి సామాజికవర్గం నుంచి టీడీపీలో ఉన్న ఇతరులకు అవకాశం ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో కోనసీమ జిల్లాలోని బలమైన సామాజిక వర్గంనుంచి పోటీ చేసి గెలిచిన సుభాష్‌కు అదృష్టం కలిసి వచ్చింది. రామచంద్రపురం నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన చెల్లుబోయిన వేణు వైసీపీ హయాంలోను, గతంలో ఇక్కడి నుంచి పోటీ చేసి గెలిచిన పిల్లి సుభాష్ చంద్రబోస్ సైతం కాంగ్రెస్ హయాంలోను, ఎమ్మెల్సీగా ఉంటూ వైసీపీ హయాంలోను మంత్రి పదవి పొందారు. వీరంతా ఒకటే సామాజికవర్గం కావడం గమనార్హం. ఇలా వరుసగా రామచంద్రపురం నుంచి ఎన్నికైన పిల్లి సుభాష్‌చంద్రబోస్, చెల్లుబోయిన వేణు, ఇప్పుడు కూటమినుంచి గెలిచిన వాసంశెట్టి సుభాష్‌కు మంత్రి పదవి దక్కిందని పలువురు భావిస్తున్నారు.

ప్రమాణం..ఆనందం

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 12 : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు చేసిన ప్రమాణస్వీకారాన్ని జిల్లా వ్యాప్తంగా 29 డిజిటల్ ఎల్ఈడి స్క్రీన్లపై ప్రజలు తిలకించారని జిల్లా కలెక్టర్ డాక్టర్ కే.మాధవీలత తెలిపారు. జిల్లాలో రాజమహేంద్రవరం ,రూరల్, అనపర్తి, రాజానగరం, కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల్లోని 19 మండలాల్లో డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేశామని చెప్పారు. అనపర్తిలో కళావేదిక, బిక్కవోలులో కాపుల కల్యాణ మండపం, రంగంపేటలో మార్కెట్ దగ్గర, వడిసలేరులో కాకతీయ కమ్మ కళ్యాణ మండపం, గోకవరం ఆదర్శ ఫార్మసీ కాలేజీ, కొత్తపల్లిలో, కొవ్వూరు యువ రాజ్ ఫంక్షన్ హాలు, మండల ఎంపిడివో కార్యాలయంలో, దేవరపల్లిలో ఆర్యవైశ్య కళ్యాణమండపంలోను, బస్టాండ్ వద్ద, గోపాలపురంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలోను, నల్లజర్ల ఎంపీడీవో కార్యాలయంలోను, తాళ్ళపూడి పంచాయతీ కార్యాలయం, చాగల్లు సుబ్రహ్మణేశ్వర ఆడిటోరియం, నిడదవోలు ఆంజనేయస్వామి ఆలయం వద్ద, గీతామందిరం, సమిశ్రగూడెం, నిడదవోలు అర్బన్ రోటరీ ఫంక్షన్ హాలు, ఉండ్రాజవరం శివాలయం సెంటర్ ,పెరవలి ఎంపిడివో కార్యాలయం , కడియం దేవి సెంటర్, రాజమహేంద్రవరం రూరల్‌లో బొమ్మూరు నరసింహరాజు కల్యాణ మండపం, కోరుకొండ మండల ప్రజాపరిషత్, రాజానగరం మండల ప్రజాపరిషత్ , సీతానగరం జీవీకే కన్వెన్షన్ హాలు, రాజమహేంద్రవరం ఆనం కళాకేంద్రం, సుబ్రహ్మణ్య మైదానం, పుష్కరాలరేవు. ఏవీఏ రోడ్డు రామాలయం, లూథరన్ స్కూల్, కంబాలచెరువు హైటెక్ బస్టాండ్, ఆల్‌కట్ గార్డెన్స్ మునిసిపల్ కల్యాణ మండపం, మునిసిపల్ స్టేడియం, క్వారీసెంటర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్లలో ప్రమాణ స్వీకారోత్సవాలను ప్రజలు తిలకించారని కలెక్టర్ తెలిపారు.



రాజమండ్రిలో మహిళల పాలాభిషేకం



కనుల పండువ : రాజమహేంద్రవరంలో కంబాల చెరువు హైటెక్ బస్టాండ్ వద్ద తిలకిస్తున్న జనం



కొవ్వూరు యువరాజు ఫంక్షన్ హాలులో నాయకులు



ఉండ్రాజవరం మండలం వేలివెన్ను ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద నినాదాలు



అనపర్తిలో తల్లికి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తనయుడు మనోజ్‌రెడ్డి

నేటి నుంచి బడులు ప్రారంభం

పంపిణీకి విద్యా కిట్లు సిద్ధం - పేరు మారిన మధ్యాహ్న భోజనం

కోరుకొండ, జూన్ 12 : వేసవి సెలవులు అనంతరం అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు గురువారం నుంచి పునఃప్రారంభంకానున్నాయి. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. వాస్తవానికి ఈ నెల 12వ తేదీ బుధవారం పాఠశాలలు పునఃప్రారంభం కావాల్సి ఉండగా చంద్రబాబు ముఖ్యమంత్రిగా, మంత్రుల ప్రమాణస్వీకార మహోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ పాఠశాలల పునఃప్రారంభం ఒక రోజు వాయిదా వేసింది. ఇప్పటికే జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలన్నింటికి సరఫరా చేయాల్సిన పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, స్టూడెంట్ కిట్స్ ఆయా పాఠశాలలకు విద్యాశాఖ చేరవేసింది. గురువారం పాఠశాలలు ప్రారంభం కాగానే విద్యార్థులందరికీ స్టూడెంట్ కిట్స్ అందజేసే విధంగా ఆదేశాలు జారీ చేశారు. గతంలో జగనన్న విద్యాకానుక పేరున విద్యార్థులకు అందించే విద్యాకానుకను ఈ సంవత్సరం స్టూడెంట్స్ కిట్‌లుగా పేరుమార్చారు. విద్యార్థులకు అందించాల్సిన మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రస్తుత విద్యాసంవత్సరంలో పేరుమార్చారు.గతంలో జగనన్న గోరుముద్ద పేరుతో అమలు చేసే మధ్యాహ్న భోజనం పథకం ప్రస్తుతం పీఎం పోషణ గోరుముద్ద పేరుతో అమలు చేయనున్నారు.

రాష్ట్ర మంత్రులకు ద్విసభ్య కమిటీ సత్కారం



మంత్రి దుర్గేష్‌ను సత్కరిస్తున్న ద్విసభ్య కమిటీ

కొవ్వూరు, జూన్ 12: కూటమి ప్రభుత్వంలో చోటు దక్కించుకున్న వంగలపూడి అనిత, కందుల దుర్గేష్‌లను కొవ్వూరు ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచదౌరి, కంఠమణి రామకృష్ణారావు మర్యాద పూర్వకంగా కలిశారు. విజయవాడ నోవాటెల్ హోటల్‌లో అనితను కలిసి పూలమాలవేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం డీవీ మనోర్ హోటల్‌లో దుర్గేష్‌ను కలిసి పూలమాలవేసి సత్కరించి అభినందించారు.

రజకుల సమస్యలు పరిష్కరించాలి

రజక జన సంఘం జిల్లా అధ్యక్షుడు కట్లయ్య



డీఎల్‌పీవో అమ్మాజీకి వినతిపత్రం అందజేస్తున్న కట్లయ్య

కొవ్వూరు, జూన్ 12: రజకుల చెరువుల పట్ల అధికారులు అవగాహనా రాహిత్యంతో శిస్తులు విధించడంతో రజకులు ఇబ్బందులకు గురవుతున్నారని రజక జన సంఘం జిల్లా అధ్యక్షుడు చిలకలపల్లి కట్లయ్య అన్నారు. కొవ్వూరులో డీఎల్‌పీవో అమ్మాజీని కలిసి కానూరు అగ్రహారం రజకుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కట్లయ్య మాట్లాడుతూ గ్రామంలో 24 ఏళ్లుగా రజకులు చెరువును లీజుకు తీసుకుని నిర్వహిస్తున్నారని, దీనిపై ప్రభుత్వాలు జీవోలు ఇచ్చినప్పటికీ అవగాహన లోపంతో కిందిస్థాయి అధికారులు అమలు చేయడం లేదన్నారు. రజలకు చెరువుల లీజుపై పంచాయతీ అధికారులు జీవోలను తప్పనిసరిగా అమలుపర్చాలని, క్షేత్రస్థాయిలో పర్యటించి రజకుల ఇబ్బందులను తెలుసుకుని పరిష్కరించాలన్నారు. లీజును విస్తీర్ణాన్ని బట్టి నిర్ణయించాలన్నారు. దీనిపై డీఎల్‌పీవో అమ్మాజీ స్పందిస్తూ జీవోలను అనుసరించి లీజు నిర్ణయించే విధంగా అధికారులను ఆదేశిస్తామన్నారు. లీజుకు తీసుకున్న చెరువులను సబ్ లీజులకు అందిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అగ్రహారపు ఉపరయ్య, సాంబయ్య, కావలి సతీష్, అగ్రహారపు పెదవెంకన్న, గన్నవరపు వెంకన్న, అల్లం కొండయ్య, విటాల శ్రీనివాస్, కడెల్లి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీకి జవహర్ వీడ్కోలు



ఎయిర్‌పోర్టు వద్ద ప్రధాని మోదీని కలిసిన జవహర్

కొవ్వూరు, జూన్ 12: టీడీపీ అధినేత చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్యక్రమం అనంతరం తిరిగి వెళ్తూ గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మోదీని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా వీడ్కోలు పలికారు.

పెద్దేవం పంచాయతీ బోర్డు సమావేశం



సమావేశంలో పాల్గొన్న పంచాయితీ బోర్డు సభ్యులు

తాళ్లపూడి, జూన్ 12: మండలంలోని పెద్దేవంలో పంచాయతీ బోర్డు సమావేశం సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రాబోయే వర్షాకాలంలో గ్రామంలోని ప్రజలు ఇబ్బందులు పడకుండా కచ్చాడ్రైన్‌లు తీయించడం, సీసీడ్రైన్లలో సిల్ట్ తీయించడం, దోమల నిర్మూలన పనులు చేయించుటకు తీర్మానించారు. 15 ఆర్థిక సంఘ నిధుల నుంచి గ్రామంలో సీసీ డ్రైన్లు, రోడ్లు వేసేందుకు అవసరమయ్యే ప్రదేశాలను గుర్తించి తీర్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట రామకృష్ణ పంచాయతీ కార్యదర్శి వైవీ సువర్చల, గ్రేడ్5 కార్యదర్శి హసీనా బేగం, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా నామన జన్మదినం



కేక్ కట్ చేస్తున్న నామన పరమేశ్వరరావు

తాళ్లపూడి, జూన్ 12: టీడీపీ మండలాధ్యక్షుడు నామన పరమేశ్వరరావు పుట్టిన రోజు కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ ఊరేగింపు జరిపి బస్టాండ్ సెంటరులో భారీ కేకును కట్ చేశారు. కార్యక్రమంలో మైగాపుల బూరయ్య, లకంసాని ప్రసాద్(చిన్నా), ఉడతా వీరేంద్ర, జద్దు శ్రీనివాసరావు, గుండుబోగుల ప్రసాద్, గోలి మణికంఠ, కడలి కిరణ్, దూళ్ల నాగు పాల్గొన్నారు.

మద్దిపాటి గెలుపుతో తలనీలాలు సమర్పణ

గోపాలపురం, జూన్ 12: ఎన్నికల్లో కూటమి, నియోజకవర్గ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు గెలుపొందితే ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయంలో తలనీలాలు సమర్పిస్తానని జగన్నాథపురానికి చెందిన పసుమర్తి గోపాలకృష్ణ మొక్కుకున్నారు. మద్దిపాటి భారీ మెజారిటీతో గెలవడం, కూటమి ఘన విజయం సాధించడంతో చంద్రబాబు ప్రమాణ సీక్వారోత్సవం సందర్భంగా ద్వారకాతిరుమల చేరుకుని తలనీలాలు సమర్పించుకున్నట్టు ఆయన తెలిపారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉండ్రాజవరం, జూన్ 12: విద్యుత్ లైన్లకు క్లియరెన్స్ పనులు జరుగుతుండడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ట్రాన్స్‌కో ఏఈ దొరబాబు తెలిపారు. మండలంలోని ఉండ్రాజవరం-సత్యవాడ 11కేవీ ఫీడర్‌లో సత్యవాడ గ్రామ ప్రజలకు, ఉండ్రాజవరం రైతులకు ఈనెల 13,14,15 తేదీల్లో ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.



కొవ్వూరులో చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని తిలకిస్తున్న కార్యకర్తలు



తాళ్లపూడిలో కేకును కట్ చేస్తున్న ముప్పిడి ధరన్, యువగళం టీం



పెరవలి: తీపర్రులో కూటమి నాయకులను అభినందిస్తున్న దృశ్యం

కూటమి సంబరాలు

- ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం
- పలుచోట్ల స్ర్కీన్లు ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారం
- వీక్షించిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
- అనంతరం కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి వేడుకలు

కొవ్వూరు, జూన్ 12: టీడీపీ-జనసేన-బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బుధవారం టీడీపీ అధినేత చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బుధవారం వేడుకలు జరుపుకున్నారు. చంద్రబాబుతో పాటు పలువురు మంత్రులు చేసిన ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని పలుచోట్ల ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలంతా వీక్షించారు. ఈ మేరకు కొవ్వూరులోని యువరాజ్ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ఎల్ఈడీ స్ర్కీన్‌లో కొవ్వూరు పట్టణ, మండలానికి చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రిగా చంద్రబాబు సహా మంత్రులుగా పవన్‌కళ్యాణ్, నారా లోకేశ్, ఇతర మంత్రుల ప్రమాణ స్వీకారాన్ని తిలకించారు. కేరింతలు కొట్టి, ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ సూరపనేని చిన్ని, అర్బన్ బ్యాంకు ఛైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, సూర్యదేవర రంజిత్ కేక్ కట్ చేశారు. బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మద్దిపాటి సత్యనారాయణ, కాట్రగడ్డ సురేష్, పొత్రు మురళీ, మడిచర్ల రామచంద్రరావు, పిల్లలమర్రి మురళీకృష్ణ, డేగల రామ్‌కుమార్, జొన్నలగడ్డ శ్రీనివాస్, బీవీ ముత్యాలరావు, తోరం నగేష్ పాల్గొన్నారు. అలాగే కొవ్వూరు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ర్కీన్ ద్వారా కూటమి శ్రేణులు ప్రమాణ స్వీకారోత్సవాన్ని తిలకించారు.

తాళ్లపూడి: మండలంలోని వేగేశ్వరపురం కాకర్ల కల్యాణ మండపంలో అధికారులు ఏర్పాటు చేసిన భారీ స్ర్కీన్ ద్వారా పలు గ్రామాల కూటమి శ్రేణులు, స్థానికులు కార్యక్రమాన్ని తిలకించారు. దీనికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కుమారుడు ధరన్ విచ్చేశారు. అనంతరం యువగళం టీం కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణేష్ ఆధ్వర్యంలో ముప్పిడి ధరన్, టీడీపీ నాయకులు కేకును కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, అన్నమరెడ్డి సత్తిబాబు, గన్నిన సత్తిబాబు, కాకర్ల శ్రీను, తొండెపు భరత్, జగన్, అనపర్తి ప్రసాదు, దుగ్గిరాల జగదీష్, చెవ్వూరి రాము, మద్దుకూరి శంకర్, ఉప్పులూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దేవంలోని సినిమా హాల్ సెంటరులో కూటమి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కేకును కట్ చేసి నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కోడి శంకరం, తిగిరిపల్లి గోపి, బోడపాటి కాశీ, గంగరాజు, నామన చిన బూరయ్య పాల్గొన్నారు.

పెరవలి: మండలంలోని కానూరు, నడిపల్లి, కానూరు అగ్రహారం, ఉసులుమర్రు, తీపర్రు, కాకరపర్రు, పెరవలి, అజ్జరం, కాపవరం, కొత్తపల్లి, నల్లాకులవారిపాలెం, ముక్కామల, ఖండవల్లి, అన్నవరప్పాడు, మల్లేశ్వరం, పిట్లవేమవరం, కడింపాడు గ్రామాల్లో టీడీపీ, బీజేపీ , జనసేన కార్యకర్తలు కేక్‌లు కట్ చేసి బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. నిడదవోలు నుంచి అధిక మెజార్టీతో గెలిచిన కందుల దుర్గేష్‌కు మంత్రి పదవి రావడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని పెరవలి మండల పరిషత్ కార్యాలయంలో స్ర్కీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు. కార్యక్రమంలో అతికాల రామకృష్ణమ్మ, పిప్పర రవి, రాపాక ప్రమీల, నాగిరెడ్డి నాగేశ్వరరావు, కోలా సీతయ్య నాయుడు, నందిప చక్రవర్తి, సలాది కృష్ణమూర్తి, బొడ్డు రామాంజనేయులు డ్వాక్రా మహిళలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. తీపర్రులో బాణసంచా కాల్చి కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల అధ్యక్షులు కంటిపూడి సూర్యనారాయణ, సింహాద్రి సత్యనారాయణ, పత్తిపాటి ప్రసాద్ కుమార్‌లను పలువురు అభినందించారు.

చాగల్లు: చాగల్లు సెంటర్‌లో ఏర్పాటు చేసిన స్ర్కీన్ వద్దకు అధిక సంఖ్యలో ప్రజలు చేరి చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసే సమయంలో చప్పట్లు, కేరింతలు కొడుతూ సంతోషం వ్యక్తం చేశారు. స్వీట్లు పంచి, బాణసంచా పేల్చారు. కూటమి నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రధాన రహదారిపైకి కూటమి నాయకులు, కార్యకర్తలు చేరి చంద్రబాబు, పవన్‌ల చిత్రపటాలను ప్రదర్శిస్తూ డాన్సులు చేశారు. అనంతరం కాపుల గుడి, ధర్మగుండం చెరువుగట్టు, జూనియర్ బేసిక్ స్కూల్ వద్ద రంగా విగ్రహం మీదుగా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాదెళ్ల శ్రీరామ్‌చౌదరి, కరుటూరి సతీష్, కేతా సాహెబ్, తాళ్బూరి హరిశ్చంద్రప్రసాద్, ఆళ్ల ఇందిరారాణి, బొల్లిన శివనాగేంద్ర, జొన్నకూటి వెంకాయమ్మ, జొన్నకూటి సుబ్బారావు, కోడి చంటియ్య పాల్గొన్నారు. దొంగ రామకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు.

నల్లజర్ల: నల్లజర్లలో ఉదయం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు రోడ్లపై చేరుకుని హర్షధ్వానాలు చేశారు. వల్లూరి సత్తిపండు, రావూరి వెంకటరమణ ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీడియా శ్రీనివాస్, ఘంటా తరుణ్, బషీర్, జలపర్తి భార్గవ్, సవలం రామకృష్ణ, నారాయణ, నాచిరెడ్డి వినాయక్, అబ్బూరి నరేష్ పాల్గొన్నారు. అలాగే జనసేన నాయకులు, కార్యకర్తలు, కాపు సంఘం నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. పవన్‌కల్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఉన్నమట్ల వెంకటేశ్వరరావు, రామకృష్ణ, హరికృష్ణ, రాజు, యర్రా గణేశ్ పాల్గొన్నారు.

దేవరపల్లి: కేశరపల్లిలో జరిగిన చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి మండలం నుంచి భారీ సంఖ్యలో బస్సులు, కారుల్లో వెళ్లారు. కాగా కార్యక్రమానికి విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల నుంచి భారీగా బస్సులు, కారుల్లో విజయవాడ వెళ్లే రూటుకి పోలీసులు అనుమతిచ్చారు. లారీలు, భారీ వాహనాలు దేవరపల్లి నుంచి ఖమ్మం వెళ్లే రూటుకు మళ్లించారు. విజయవాడ, చెన్నై వెళ్లాల్సిన లారీలను డైమండ్ జంక్షన్ ప్రాంగణంలో నిలిపివేశారు. ట్రాఫిక్‌జామ్ అవ్వకుండా ఎస్ఐ శ్రీహరిరావు, సిబ్బంది వాహన రాకపోకలను నియంత్రించారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా దేవరపల్లి ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేకును కట్ చేసి స్వీట్లు పంచారు. బాణసంచా కాల్చారు. అలాగే స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన స్ర్కీన్ ద్వారా చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవాన్ని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది తిలకించారు. కార్యక్రమాల్లో గద్దే సుబ్రహ్మణ్యం, కరుటూరి శ్రీనివాస్, యాగంటి సాయిబాబు, కరుటూరి బాలాజీ, ఓరుగంటి లక్ష్మీపతిరాజు, సింహాద్రి రామకృష్ణ, జ్యేష్ట పండు, నాగేశ్వరరావు, కడియం సత్తిబాబు, నడింపల్లి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం: మండల కేంద్రమైన గోపాలపురంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో అధికారులు భారీ ఎల్ఈడీ స్ర్కీన్‌లు ఏర్పాటు చేశారు. మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చేరుకుని చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవాన్ని వీక్షించారు.

ఉండ్రాజవరం: మండలంలోని వేలివెన్నులో ఎన్టీఆర్ విగ్రహానికి సర్పంచ్ అత్తిలి సత్యనారాయణ, ఉపసర్పంచ్ బూరుగుపల్లి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆలయాల్లో పూజలు చేశారు. కాల్ధరి గ్రామంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఉండ్రాజవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులరించారు. పాలంగిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. చివటం, తాడిపర్రు, మోర్త, సూర్యారావుపాలెం తదితర గ్రామాల్లో టీడీపీ నాయకులు సంబరాలు నిర్వహించారు.

రాజమహేంద్రవరం సిటీ: ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా రాజమహేంద్రవరంలో విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. ప్రజలు, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నాయకులు పలు సెంటర్లలో వేడుకలు చేశారు. స్థానిక ఆనం కళాకేంద్రం, సుబ్రహ్మణ్యమైదానం, పుష్కరాలరేవు, లూథరన్ స్కూల్, ఏవీఏ రోడ్డు రామాలయం సెంటర్, కంబాలచెరువు హైటెక్ బస్టాండ్, ఏసీ గార్డెన్స్ మునిసిపల్ కల్యాణ మండపం, మునిసిపల్ స్టేడియం, క్వారీ సెంటర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్ర్కీన్లలో ప్రమాణ స్వీకారోత్సవాలను ప్రజలు తిలకించారు. ఎల్ఈడీ స్ర్కీన్ల వద్ద ప్రజలు ఆనందంతో జై చంద్రబాబు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ప్రమాణ స్వీకారం సమయంలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రమాణస్వీకారోత్సవాన్ని తిలకించేందుకు ఉదయం నుంచి జనం టీవీలకు అతుక్కుపోయారు. కొంతమంది ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వివిధ పనులు చేసుకునే వారు బుధవారం సెలవు తీసుకుని కుటుంబసమేతంగా ప్రమాణస్వీకారోత్సవాన్ని తిలకించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నాయకులు ప్రజలకు స్వీట్లు పంచి ఆనందం పంచుకున్నారు. బాణసంచా కాల్చారు.

బిక్కవోలు: బిక్కవోలులో కూటమి నాయకుల ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీ ఎత్తున బాణసంచా కాల్చారు. స్థానిక కాపుల కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన భారీ స్ర్కీన్‌లో అధిక సంఖ్యలో గ్రామస్థులు కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం అందరికీ స్వీట్లు పంచారు. కార్యక్రమంలో పల్లి వాసు, పాలచర్ల శివప్రసాద్‌చౌదరి, సింగారపు రామారావు, గొర్రెల త్రిమూర్తులు, చాగంటి సాయిబాబారెడ్డి, నూతంగి శ్రీను పాల్గొన్నారు. పందలపాకలో పడాల చినబుజ్జి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి అందరికీ తినిపించారు. ఊలపల్లిలో పవన్‌కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో జనసైనికులు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఇందల వీరబాబు, తొండాపు సురేష్‌కుమార్‌రెడ్డి, గేదెల సత్తిబాబు పాల్గొన్నారు. బలభద్రపురంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో సుబ్బారెడ్డి, కనకప్రసాద్‌రెడ్డి, వీర్రాఘవరెడ్డి, బుజ్జిలను క్వారీ లారీ ఓనర్లు సత్కరించారు.

కడియం: కడియంలో టీడీపీ మండలాధ్యక్షుడు వెలుగుబంటి నాని ఆధ్వర్యంలో ఎల్ఈడీ స్ర్కీన్‌లను ఏర్పాటు చేశారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, కందుల దుర్గేష్ ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో కడియంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పవన్ అభిమానులు కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కడియపులంకలో టీడీపీ రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ ఆధ్వర్యంలో కేకు కట్ చేశారు. బాణసంచా కాల్చి, స్వీట్లు పంచారు. రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు.

సీతానగరం: మండలంలోని చినకొండేపూడిలోని జీవీకే ఫంక్షన్ హాల్‌లో కూటమి నాయకులు కేక్ కట్ చేసి ఆనందాన్ని వ్యక్తంచేశారు. అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్ర్కీన్‌లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఉద్యోగులు, కూటమి నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. క్యాక్రమంలో గద్దే వెంకట కృష్ణచౌదరి,(నల్లి) పోలిన కృష్ణ, గెడ్డం తిమ్మారావు, పెండ్యాల అవిస్వామి, కలగర బాలకృష్ణ, సునీత పాల్గొన్నారు.

అనపర్తి: అనపర్తిలోని తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ కళావేదికలో ఏర్పాటు చేసిన స్ర్కీన్ ద్వారా అధిక సంఖ్యలో వీక్షించారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం అనంతరం నల్లమిల్లి మనోజ్‌రెడ్డి కేక్ కట్ చేశారు. అలాగే గాంధీ బొమ్మ సెంటర్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమాల్లో తమలంపూడి సుధాకరరెడ్డి, సత్తి దేవదానరెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, సిరసపల్లి నాగేశ్వరరావు, సత్తి దేవదాసరెడ్డి, మల్లిడి శ్రీనివాసరెడ్డి, నూతిక బాబూరావు, ఒంటిమి సూర్యప్రకాష్, గౌతమి, కర్రి శేషారత్నం, పోతంశెట్టి సుభాషిణి, సిరసపల్లి లక్ష్మి పాల్గొన్నారు.

రాజానగరం: మండల కేంద్రమైన రాజానగరంలోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రమాణ స్వీకార వేడుకలను టీడీపీ-జనసేన-బీజేపీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని బాణసంచా కాల్పుల నడుమ ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. కార్యక్రమంలో అభిమానులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

రంగంపేట: రంగంపేటలోని ఆర్యవైశ్య కల్యాణ మండపం, వడిశలేరులోని కాకతీయ కళ్యాణ మండపం ఏర్పాటు చేసిన డిజిటల్ స్ర్కీన్‌పై కూటమి ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతోపాటు స్థానికులు తిలకించి ఆనందించారు.

రాజమహేంద్రవరం రూరల్: మండలంలోని బొమ్మూరు, హుక్కుంపేట, పిడింగొయ్యి, కవలగొయ్యి, కొంతమూరు, కోలమూరు, రాయుడుపాకలు, తొర్రేడు, వెంకటనగరం, కాతేరు గ్రామాలతో పాటు రాజమహేంద్రవరం వార్డుల్లో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్ర్కీన్ల వద్దకు ప్రజలు చేరుకుని ఉదయం నుంచి ప్రమాస్వీకారం ప్రక్రియ పూర్తయ్యేవరకు ఆసక్తిగా తిలకించారు. అనంతరం స్వీట్లు తినిపించుకున్నారు. బాణసంచా కాల్చి సందడి చేశారు. బొమ్మూరు నరసింహరాజు కల్యాణ మండపం, హుక్కుంపేట గోదావరి రుచులు ఫంక్షన్ హాలు, కోలమూరు పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్ర్కీన్లలో ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రజలు తిలకించారు. అలాగే ధవళేశ్వరంలో గాలి సుబ్బరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుబ్బరాజు దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికులు, పాస్టర్లు వేడుక జరిపారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.



చాగల్లులో సంబరాలు చేసుకుంటున్న కూటమి నాయకులు, కార్యకర్తలు



నల్లజర్లలో చంద్రబాబు చిత్రపటం వద్ద టీడీపీ నాయకుల సంబరాలు



దేవరపల్లిలో కేకు కట్ చేస్తున్న టీడీపీ నాయకులు



దేవరపల్లి డైమండ్ జంక్షన్ ప్రాంగణంలో నిలిచిపోయిన వాహనాలు



గోపాలపురంలో చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవాన్ని తిలకిస్తున్న అభిమానులు



రాజమహేంద్రవరంలో కార్యక్రమం తిలకిస్తున్న దృశ్యం



బిక్కవోలులో బాణసంచా కాలుస్తున్న కార్యకర్తలు



అనపర్తిలో కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ప్రజలు

ప్రైవేట్ ఉద్యోగి అనుమానాస్పద మృతి

రాజమహేంద్రవరం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తి అనుమానాస్పద మృతిపై బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ ఉమర్ తెలిపిన వివరాల ప్రకారం.. కరప మండలం కూరాడకు చెందిన శ్రీరామ చంద్రమూర్తికి రాజమండ్రికి చెందిన వరలక్ష్మీతో ఏడేళ్ల క్రితం వివాహం జరిగింది. ప్రస్తుతం స్పిన్నింగ్ మిల్ కాలనీలో నివాసం ఉంటున్నారు. శ్రీరామ్ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. ఓ కార్ల షోరూంలో పని చేస్తుండగా ఏడాది క్రితం శాటిలైట్ సిటీకి చెందిన దేవితో పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ క్రమంలో శ్రీరామ్ ఆమె వద్దనే ఎక్కువగా ఉంటున్నాడు. గత బుధవారం ఓ పాన్‌షాప్ నుంచి వరలక్ష్మీకి ఫోన్ చేసి రమ్మన్నాడు. ఆమె వెళ్లగా రక్తపు గాయాలతో ఉన్నాడు. దీంతో ఆస్పత్రిలో వైద్యం చేయించి ఇంటికి తీసుకెళ్లింది. ఆదివారం ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగిరాలేదు. దీంతో దేవి ఇంటికే వెళ్లి ఉంటాడని వరలక్ష్మీ భావించారు. అయితే టీడీపీ సెంటర్ సమీపంలోని రోడ్డుపై శ్రీరామ్ విగతజీవిగా పడి ఉన్నాడనే సమాచారంతో వరలక్ష్మీ అక్కడికి చేరుకున్నారు. ఆమె ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని బొమ్మూరు సీఐ పేర్కొన్నారు.

గోదావరిలో తేలిన కృష్ణా జిల్లా

ఈవోపీఆర్డీ మృతదేహం

రాజమహేంద్రవరం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): కృష్ణా జిల్లాలో అదృశ్యమైన ఓ ప్రభుత్వాధికారి రాజమహేంద్రవరంలోని గోదావరిలో శవమై తేలారు. సీఐ ఫుల్లారావు, మృతుడి సోదరుడు వరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. పిండాల రేవులో ఓ శవం గోదావరిలో కొట్టుకువచ్చిందని వీఆర్వో ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. అయితే దీనిపై వేగంగా దర్యాప్తు చేయడంతో ఉయ్యూరు పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదైందని తెలిసింది. తోట్లవల్లూరుకు చెందిన సుంకర వెంకటరమణారావు(61) ఈవోపీఆర్డీగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన తల్లి బందరులో ఉంటున్నారు. అప్పుడప్పుడు అక్కడికి వెళ్తారు. ఆ క్రమంలో తల్లి దగ్గరకు వెళ్తున్నానని సోమవారం పిల్లలకు మేసేజ్ పెట్టారు. మరుసటి రోజు రాకపోవడం, ఫోన్ పని చేయకపోవడంతో భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా రమణారావుకు ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. పెద్ద అమ్మాయి భర్త కోవిడ్ సెకండ్ వేవ్‌లో చనిపోయారు. ఆ బాధ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారని వరప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. మృతికి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

యువతి అనుమానాస్పద మృతి

రాజమహేంద్రవరం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): యువతి అనుమానాస్పద మృతిపై ప్రకాశంనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలవరం మండలం తోటగొందికి చెందిన మిడియం రాజ్యలక్ష్మీ(21) రంపచోడవరం సమీపంలో ఉన్న తన స్నేహితురాలి పెళ్లికి ఈ నెల 5న వెళ్లింది. పదో తేదీ (సోమవారం) ఉదయం తల్లికి ఫోన్ చేసి రాజమండ్రి ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్నానని చెప్పింది. బావను పంపిస్తానని, అక్కడే ఉండాలని తల్లి చెప్పారు. ఆయన వెళ్లేసరికి రాజ్యలక్ష్మీ వాంతులు చేసుకుంటోంది. బావ ప్రశ్నించగా పురుగుల మందు తాగానని చెప్పిందని ఫిర్యాదులో తల్లి వీరలక్ష్మీ పేర్కొన్నారు. రాజ్యలక్ష్మీ ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మరణించింది.

మంత్రి దుర్గేష్‌ను కలిసిన ఎమ్మెల్యే బత్తుల

కోరుకొండ, జూన్ 12: రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న నిడదవోలు ఎమ్మెల్యే కందుల దుర్గేష్‌ను రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ బుధవారం కలిసి అభినందనలు తెలిపారు. పవన్‌కల్యాణ్ నాయకత్వంలో దుర్గేష్ మంచి పాలన అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

15న ఆర్ట్స్ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్స్

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 12: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఈనెల 15న క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర ఆర్‌కే ఒక ప్రకటనలతో తెలిపారు. బహుళజాతి సంస్థ ఎంఎస్ఎన్ ల్యాబ్స్‌లో టెక్నికల్ ట్రైనీ పోస్టులకు ఎంపికలు జరుగుతాయని, ఈ పోస్టులకు పురుష విద్యార్థులు మాత్రమే అర్హులని తెలిపారు. 2023-24లో ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ, ఎంఎల్‌టీ (బ్రిడ్జికోర్సు), 10వ తరగతిలో 60 శాతం మార్కులు, ఇంటర్మీడియట్‌లో ఒకేసారి పాసైన వారు 20 ఏళ్లలోపు ఉండాలని తెలిపారు. ఆసక్తికలిగిన విద్యార్థులు ఆ రోజున ఉదయం 9.30 గంటలకు ఒరిజినల్, జిరాక్సు కాపీలు, పాస్‌పోర్టు ఫోటోలతో క్యాంపస్ సెలక్షన్స్‌కు హాజరుకావాలన్నారు.

ప్రజారంజక పాలన అందించాలి

అనపర్తి, జూన్ 12: రాష్ట్రంలో కూటమి భాగస్వామ్యంతో కలసికట్టుగా ప్రజారంజక పాలన అందిస్తూ బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పిలుపు నిచ్చారు. బుధవారం విజయవాడలోని పార్టీ పదాధికారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పురం దేశ్వరిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, బీజేపీ ఎమ్మెల్యేలతో బాటు నాయకులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కొవ్వూరు	
యువరాజ్‌మాల్ వై.స్ర్కీన్ 1	లవ్ మీ
వై.స్ర్కీన్ 2	గంగం గణేశా
దేవిశ్రీ(గాయత్రి)	భజే వాయువేగం
అనన్య	గ్యాంగ్ ఆఫ్ గోదావరి
నిడదవోలు	
వీ మ్యాక్స్	గ్యాంగ్ ఆఫ్ గోదావరి
రాధాకృష్ణ	భజే వాయువేగం
శ్రీగణపతి	మనమే
దేవరపల్లి	
శ్రీరామ్ సినీ మ్యాక్స్	మనమే
శ్రీరామ్ సినీ మ్యాక్స్	మనమే
నల్లజర్ల	
శ్రీలక్ష్మి మల్టీప్లెక్స్ స్ర్కీన్1	గంగం గణేశా
స్ర్కీన్ 2	---
శ్రీనివాస	---